Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 283




# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO




గురువారం 17-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

# 20-వ తేదీన కొలంబో ప్రతిపాదనల ప్రకటనకు

## ఆరురాజ్యాల నిర్ణయం

## ప్రధాని శ్రీమతి సిరిమావో ప్రకటన

### చైనా భారతదేశాల ముఖాముఖి చర్చలకు దారి తీయగలదని విశ్వాసం

కొలంబో, జనవరి 16:

జనవరి 20 వ తేదీనాడు కొలంబో ప్రతిపాదనలను ప్రకటించేందుకు వీలుగా, ఆ సమావేశంలో పాల్గొన్న తక్కిన 5 రాజ్యాలను తాను అభ్యర్థించానని సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడు ఇచ్చట వ్యక్తం చేశారు.

ఆమె ఇట్లా అన్నారు: "నేను ఢిల్లీలోను, పెకింగులోను జరిపిన మంతనాలనుబట్టి ఈ ప్రతిపాదనలు, చివరకుభారత, చైనాదేశాల మధ్య ముఖాముఖి మంతనాలకు ప్రాతిపదికలు కాగలవన్న నమ్మకము నాకు కల్గింది."



లెబనాన్ ప్రధానమంత్రి శ్రీ రషీద్‌కరామి మొన్న న్యూఢిల్లీ వచ్చారు; వీరు దేశంలో 10 రోజులపాటు పర్యటిస్తారు. 15-న ప్రధాని నెహ్రూను కలుసుకున్నప్పటి చిత్రం.

### డాంగే విదేశీ పర్యటనం

న్యూఢిల్లీ, జనవరి 15: భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం సమావేశం నేడు ఇచ్చట ప్రారంభమైంది. ఇది మూడు రోజులు జరుగుతుంది.

నేడు ఈ కార్యవర్గం శ్రీ డాంగే విదేశీ పర్యటనను గురించిన నివేదికను పరిశీలించింది.

చైనా-భారత్ సరిహద్దు వివాదంలో తమ పార్టీ వైఖరిని వివరించడంకోసం శ్రీ డాంగే ఈ పర్యటన జరిపివచ్చారు. ఒక్క లండన్‌లో తప్ప తక్కిన అన్నిచోట్ల భారత కమ్యూనిస్టు పార్టీ వైఖరిని కమ్యూనిస్టు నాయకులు మెచ్చుకున్నట్లు తెలియవస్తున్నది.

ఈ సందర్భంలో శ్రీ డాంగే, చైనా-రష్యా సిద్ధాంతయుద్ధాన్ని గూర్చిన అభిప్రాయాన్నిగూడా పార్టీ కార్యవర్గానికి వివరించివచ్చినట్లు తెలుస్తున్నది.

### తటస్థ విధానం

#### భారత్ లెబనాన్‌ల అచంచల విశ్వాసం

నెహ్రూ, కరామీల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 15:- ప్రపంచసమస్యల పరిష్కారంలో తమ రెండుదేశాలు అనుసరించే విధానాల్లోకల సారూప్యం గురించి నేటి రాత్రి ప్రధాని శ్రీ నెహ్రూ, లెబనాన్ ప్రధాని శ్రీ రషీద్ కరామి ప్రస్తావించారు. రెండు దేశాలకు తటస్థవిధానంలో నమ్మకం ఉన్నదనీ, ఎట్టి నిబంధనలులేని స్వతంత్ర విదేశాంగవిధానాలను అనుసరిస్తున్నాయనీ వారన్నారు.

లెబనాన్ ప్రధాని గౌరవార్థం శ్రీ నెహ్రూ విందు జరిపారు. ఆ సందర్భంలో వారిరువురూ ప్రసంగించారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో తమరెండు దేశాల రాజ్యాంగవిధానాల్లో కల సారూప్యం గురించి ప్రస్తావించారు. చైనా దాడిని గురించి ప్రస్తావిస్తూ కాంతిని కాంక్షించే భారత్‌కు ఇది బాధాకరమైన విషయమని భారత్ దీనిని ప్రతిఘటించితీరుతుందనీ దానితోపాటు ప్రపంచశాంతికి కృషి సాగిస్తుందని భావిస్తున్నామని శ్రీ నెహ్రూ తెల్పారు.

శ్రీ కరామి లెబనాన్ ప్రజల గాఢ ఆకాంక్షలు ఫలితాలు అందజేశారు. భారత్ తన కష్టాలను గట్టెక్కి ప్రాదేశిక సుస్థిరతను కాపాడుకొనగలదని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నామనివారు తెల్పారు. భారత్, లెబనాన్ దేశాలకు సాంస్కృతిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయరంగాలలో ఎన్నో పోలికలు ఉన్నాయని లెబనాన్ ప్రజలకు భారతీయులపట్ల ఎల్లప్పుడూ అభిమానం రాగా ఉన్నాయని వారు తెల్పారు.

### మధ్యనిషేధం

#### 19 న ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 15: దేశంలో మద్యనిషేధ విధానాన్ని గురించి ప్రణాళికాసంఘం అలాగే ఉన్నతాధికార సారధ్యసంఘం చర్చించింది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, దేశీయాంగమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ప్రణాళికామంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా, దేశీయాంగ సహాయమంత్రి శ్రీ దాతార్, ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్‌లు గూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

జనవరి 19 న ఢిల్లీలో మద్యనిషేధం విధానంపై చర్చలకోసం వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతోంది. అందుకు ముందు ఈ సమావేశం నేడు జరిగింది.

### సమిష్టి విపణిలో బ్రిటన్ సమస్య

బ్రస్సెల్స్, జనవరి 15: సమిష్టి విపణిలో బ్రిటన్ ప్రవేశాన్ని అరికట్టటానికి ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాల్ చేస్తున్న ప్రయత్నాన్ని ఆవిపణిలో ఇతర సభ్యులు—పశ్చిమ జర్మనీ, ఇటలీ, హాలండు, బెల్జియంలు—ఖండించారు.

బ్రస్సెల్సు మంతనాలలో పాల్గొంటున్న బ్రిటిష్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్‌హీత్ "ఈ మంతనాలను కొనసాగించటానికి నేను కృతనిశ్చయుణ్ణయి వున్నాను" అన్నారు.

బ్రస్సెల్సులో ఈ మంతనాలు ఇంకా కొనసాగుతున్నాయి.

## కెనడానుంచి భారత్‌కు కెరీబూ విమానాలు

### 3 కోట్ల 50 లక్షల డాలర్ల సహాయానికి ఆలోచన

#### ఇతరదేశాలతో సంబంధంలేకుండా ఒప్పందానికి సన్నాహం

న్యూఢిల్లీ జనవరి 16

భారతదేశానికి సైనికసహాయంక్రింద కెనడా ప్రభుత్వం 3 కోట్ల 50 లక్షల డాలర్లు ఇవ్వడానికి ఆలోచిస్తున్నదని, ఇందులో చాలాభాగం సైనిక రవాణావిమానబలాన్ని పెంచుకునేందుకు వినియోగపడుతుందని తెలియవస్తున్నది.

ఈ సహాయం రూపంలో కెనడా భారతదేశానికి కొన్ని స్కాడ్రన్‌లకారిలో విమానాలను ఇవ్వడాన్నిగూర్చి ఆలోచిస్తున్నట్లుగూడా తెలుస్తున్నది.

అయితే ఈ సహాయం ఎట్లు జరుగుతుందో ఇంకా స్పష్టంగా తేలలేదు. దాని విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి.

ఇంతవరకు తెలుస్తున్నదాన్నిబట్టి ఈవిషయంలో రెండు పద్ధతులపై ఆలోచనలు జరుగుతున్నాయి: (1) విమానాలనిర్మాతల దగ్గర నుంచి కెనడా ప్రభుత్వం ఈ విమానాలను కొని, (డిపాలిఎండ్ కంపెనీవారుచేసిన తయారు చేస్తారు), వాటిని భారత్‌కు అరువు-కవులు పద్ధతిని సరఫరా చెయ్యడం (2) లేదా భారతదేశానికి వీటిని కొనుక్కునే నిమిత్తం అప్పు ఇవ్వడం.

ఇందులో ఏవిధంగా ఈసహాయంఏర్పాట్లు జరిగినా కెనడాలో ఈ విమానాల ఉత్పత్తి అధికం చేయవలసి వుంటుంది. అప్పుడే కెనడా ప్రభుత్వం విమాన నిర్మాణదారులను ఈ విషయమై హెచ్చరించి వున్నట్లు తెలుస్తున్నది. ఆకంపెనీ గూడా అందుకు తన సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు గూడా తెలియవస్తున్నది.

ఈ సందర్భంలో తేలవలసిన అంశం ఇంకోటివుంది. భారత్‌కు ఎన్ని విమానాలు ఇవ్వాలి; ఎప్పటిలోగా ఇవ్వాలి-చిన్నది.

ఈ మధ్యనే అమెరికా భారత్‌కు రెండు కారిబో విమానాలను సరఫరాచేసింది. కాని ఇప్పుడు ఈ విమానాల సరఫరా సరాసరి కెనడా నుంచే జరుగుతుందని, అమెరికా బ్రిటన్‌ల సహాయంతో దానికి ముడిలేదని తెలుస్తున్నది.

ఇందునిమిత్తం కెనడా, భారతీయ ఒప్పందాన్ని గూడా వ్రాసుకోవచ్చు ననుకుంటున్నారు.

అమెరికా, బ్రిటన్, మొదలైన దేశాలు 12 కోట్లడాలర్ల ఆయుధసహాయం చెయ్యడానికి నిర్ణయించుకున్నాయి. అందులో ఇది చేరదు. స్వైగా ఆసహాయంలో విమానాల సరఫరా ప్రసక్తిలేదు. అది పూర్తిగా ఆయుధ సహాయానికి సంబంధించింది.

భారత్‌కు విమానాల సన్నయిగురించితక్కిన పాశ్చాత్యరాజ్యాలు గూడా ఇటువంటి ఒప్పందాలే వ్రాసుకోవచ్చు. భారతదేశ సైనిక బలానికి దేశాన్ని రక్షించుకోగల శక్తినిస్తుంది. అయితే అబలం అభివృద్ధిచెందవలసివున్నదని, ముఖ్యంగా స్కాడ్రన్ బలాన్ని పెంపొందించుకోవలసి వున్నదని పాశ్చాత్య సైనిక నిపుణులు భావిస్తున్నారు.

ఎప్పుడు భారత్‌కు రాయితీలు మరికా, బ్రిటన్‌ల సైనిక సహాయాలు ఈ విషయాలను గురించి కేంద్రప్రభుత్వంలో చర్చిస్తారు.

ఈ నిర్ణయం రాకముందే త్వరలోనే అధికార ప్రకటన వెలువడుతుంది.

చైనాతో వివాదం

## ఢిల్లీ సంప్రతింపులలో తేలిన ప్రతిపాదనలే నికరం

### చైనాతో మళ్లీ చర్చలవల్ల మార్పులు ఏమీ ఉండవని సిరిమావో ప్రభృతుల హామీ

పెకింగ్‌తో సింహళప్రధాని ఉత్తరప్రత్యుత్తరాలు జరపనున్నట్లు విదేశాంగశాఖ అధికారి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) న్యూఢిల్లీ, జనవరి 16:

కొలంబో సమావేశం రూపొందించిన ప్రతిపాదనలు, ఇక్కడ సంప్రతింపులలో వాటిపై తాము చేసిన వివరణలు నికరమైనవనీ, చైనా నాయకులతో మళ్ళీ చర్చలమూలంగా వాటిలో మార్పులు ఏమీ వుండవనీ కొలంబో సమావేశ ప్రతినిధులు భారత ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ప్రతిపాదనలు, వివరణలు రెండింటి నందర్భంలోనూ ఎటువంటి అభిప్రాయ, అన్యథా భేదాలూరాకుండా నివారించేందుకు వాటిని సుస్పష్టంగా కాగితంమీద పెట్టటం జరిగిందట.

గతమాసం కొలంబోలో సమావేశమైన శ్రీలంక, ఐక్యఅరబ్బు రిపబ్లిక్కు, ఘనా, బర్మా, కాంబోడియా, ఇండోనీషియా ప్రతినిధులు 6 గురూ ఏకగ్రీవంగా చేసిన సిఫార్సుల ప్రాతిపదికమీదనే ఈ ప్రతిపాదనలు రూపొందినట్లుకూడా తెలిసింది.

భారతప్రభుత్వం వీటిని ఆమోదించవచ్చునే అభిప్రాయంతోనే వున్నట్లు కనిపిస్తోంది. కాని కొలంబో సమావేశ ప్రతినిధులకు భారతగా మాట ఏమీ ఇవ్వలేదు. పార్లమెంటులో చర్చకుపెట్టి దరిమిలా అభిప్రాయం తెలియజేస్తామని తెలియజేసింది.

చైనాతో సంప్రతింపులు తిరిగి ప్రారంభించేందుకు ఈ కొలంబోపథకాన్ని ఒకమార్గంగా భారతప్రభుత్వం అంగీకరించిదనవచ్చు. ఈ విధంగా తన సైనికశక్తిని ఇనుమడింపచేసుకొనటానికి వ్యవధిని సంపాదించుకొంటోందని కూడా అనవచ్చు. చైనా అవ్యవధిని ఇస్తుందా, ఈ అవకాశాన్ని భారత్ ఎట్లా వినియోగించుకొంటుందీ అన్నది వచ్చేనెలల్లో తెలుస్తుంది.

'పూర్తిగా అంగీకరించబడక పోయినా, అక్టోబర్ 20 తర్వాత తాము ఆక్రమించుకొన్న లడక్ ప్రాంతంపై తనకు మాత్రమే హక్కు వుండాలన్న చైనావాదం పూర్తిగా తిరస్కరించబడింది. ఈ ప్రతిపాదనలో అంతేగాక. లడక్ అంతటా తనకు పూర్తి హక్కు వుండాలనే భారత్ వాదానికి కూడా ఇని ఎట్టి ప్రతిబంధకం కలిగించవు.

నేఫా, మధ్యరంగాల విషయంలో కొలంబో సమావేశం అభిప్రాయమై ఏ సూచనలేమీ చేసినట్లు కనిపించదు. ఈ రెండు రంగాలలోనూ 1962 సెప్టెంబరు 8-కి పూర్వపు పరిస్థితి తిరిగి ఏర్పడటంలో పెద్దచిక్కు ఏమీ వుంటుందని తాము భావించటం లేదనే అభిప్రాయాన్ని ఇక్కడికివచ్చిన మూడుదేశాల ప్రతినిధులూ కలిగించినట్లు తెలిసింది. మధ్యరంగంలో ఇటీవలి చైనా దండయాత్రవల్ల మార్పేమీ జరగలేదు. పోతే, ఇందువల్ల నేఫాలో అక్టోబరు 20 దండయాత్రకు పూర్వం మెక్‌మహాన్ రేఖవెంబడేవున్న తన స్థానాలకు భారత్ తిరిగి వెళ్ళవచ్చునన్నమాట. ధాగ్లా కోనదగ్గర వున్న ధోలా, థింజెమాపా, కీబుటూ వగైరాలన్నీ ఇందులోకి వస్తాయి.

మెక్‌మహాన్ రేఖ అనతల 20 కిలోమీటర్లు ఉనవనరింరుకుకోవటమనేది చైనా ఏకపక్ష నిర్ణయం. కాబట్టి ఆ ప్రకారం చేయవచ్చు, చేయకపోవచ్చు.

పార్లమెంటు వచ్చే సోమవారం ప్రారంభమైనప్పుడు ప్రభుత్వం కొలంబో ప్రతిపాదనలను ఆలోచించవలెనని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించుతుంది' అందుకు సంబంధించిన వివిధ పత్రాలు కొద్ది రోజులలో సభ్యులకు అందవచ్చు.

### 20న పార్టీ సమావేశాలు

20 వ తేదీన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశమూ, పార్టీ సమావేశము కూడా జరగబోతున్నాయి. శ్రీ నెహ్రూ ఈ రెండింటిలోనూ శ్రీమతి సిరిమావో ప్రభుత్వులతో సంభాషణలు చైనాన్నీ, కొలంబో సమావేశ ప్రతిపాదనలపట్ల ప్రభుత్వవైఖరినీ తెలియజేస్తారని భావించబడుతున్నది.

### చైనాతో సిరిమావో ఉత్తర ప్రత్యుత్తరాలు

కొలంబో ప్రతిపాదనలపై శ్రీలంక ప్రధాని సిరిమావో ఇప్పుడు చైనాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు విదేశాంగశాఖ ప్రతినిధిఒకరు తెల్పారు.

ఈ ప్రతిపాదనలను చైనా తిరస్కరించిందా అన్నప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆయన ఇంకా ఇట్లా అన్నారు: ప్రభుత్వానికి తెలిసినదానిని బట్టి చైనా వికర అభిప్రాయం ఇక కొద్ది రోజులలో వెల్లడించ బడుతుంది.

చైనా ప్రతిపాదనలను తిరస్కరించినట్లు శ్రీమతి సిరిమావోతో వచ్చిన శ్రీలంకమంత్రి ఫెలిక్స్‌దియాస్ బంటారానాయకే ప్రధాని నెహ్రూకు చెప్పారన్న వర్తకావార్త అబద్ధమని కూడా ఆయన అన్నారు.

### ఘనామంత్రి పెకింగ్ ప్రయాణం

కొలంబో ప్రతిపాదనలను భారతదేశానికి వివరించడంలో శ్రీమతి సిరిమావోకు సహాయంగా వచ్చిన ఘనా న్యాయమంత్రి ఒఫోరీయటా నేటి సాయంత్రం పెకింగ్‌కు బయలుదేరి వెళ్లారు.

పాలం విమానాశ్రయంలో శ్రీమతి సిరిమావోకు ప్రధాని నెహ్రూ వీడ్కోలు చెప్పారు.

## క్రీస్తుకు పూర్వం 15 వేల ఏళ్లనాటి క్రిందటి భారత నాగరికత

### సింధు లోయలో ఆవిష్కృతి: పాక్ పురాతత్వపండితులవిజయం

న్యూఢిల్లీ, జనవరి 16. చరిత్ర ముందు కాలంనాటి సంస్కృతిపై వెలుతురును ప్రసరింపజేసే ప్రాచీనకాలంనాటి బహుశ క్రీస్తు పూర్వం 10,000 లే 15,000 సంవత్సరాలనాటి గుహ నివాసాలను పెషావర్ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన పురాతన వస్తు పరిశోధక బృందం మర్దాన్‌జిల్లాలో సంఘావో గ్రామం సమీపంలోని పరోయి-డెర్రలో త్రవ్వి బైటికి తీసింది.

ఇంతవరకు రాతియుగంనాటి సంస్కృతికి మనకు లభించిన నిదర్శనమల్లా సన్‌లోయలో దొరికిన కొద్ది రాతిపనిముట్లు మాత్రమే. కొత్త పరిశోధనవల్ల పెక్కు మట్టిపాత్రలు; క్రీస్తుశకం 1 వ శతాబ్దం నాటికుషన్ నాణేలభ్యమయ్యాయి. క్రీస్తు పూర్వం 3 వ శతాబ్దంనుండి క్రీస్తుశకం 1 వ శతాబ్దం వరకు మనుష్యనివాసం ఉన్నట్లు చారిత్రాత్మికంగా తెలుస్తున్నది. ఈ చారిత్రాత్మిక దశలు మూడు సింధూనదీ ప్రవాహం గుహను ముంచివేయటంతో అంతకుముందు కాలం నాటి శిథిలాలు మరుగున పడిపోయాయి.

బహుశ అప్పటి ప్రజలు బహుశుల్లై ఉంటారు. వారు నదీప్రవాహాన్ని గుర్తించి గుహ ముఖద్వారంవద్ద రాళ్ళతో అడ్డుగోడ కట్టారు. దీనికి దిగువన కనిపించే పరికరాలు పూర్తిగా మార్పువెందాయి. మట్టిపాత్రలు మచ్చుకైనా కనబడలేదు. పెక్కు చిన్న చిన్న పరికరాలు, వేటజంతువులు, పక్షుల ఎముకలు కనబడుతున్నాయి. ఇది మానవులు విల్లు. బాణాలు ఉపయోగించిన యుగమై ఉంటుంది.

ఈ యుగంలో మానవుడు వంటచేసుకునేవాడు. గుహ పైభాగమంతా మసితో నిండి ఉన్నది. తర్వాత గుహలో పనిముట్లు తయారు చేసుకునేవాడు. 10 అడుగుల లోతువరకు ఈ యుగంనాటి వస్తువులు దొరికాయి. మనుష్యుడు జంతువులను వేటాడిన నిదర్శనాలు కనబడ్డాయి.

ఈ పురాతన వస్తుపరిశోధక బృందానికి డా. అహ్మద్ హసన్ దానీ వారుబుడు. బృందంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కటాంగా విలీనానికి సత్వర ప్రయత్నం

### షోంబే ప్రకటనపై కెనడీ కనవూబూకు లేఖ: సమితిసేనలపై కాల్పులు

వాషింగ్టన్, జనవరి 16:

కటాంగా వేర్పాటును అంతంచేస్తూ శ్రీ షోంబే చేసిన ప్రకటనకు వెంటనే ఉచితసమాధానం ఇవ్వవలసిందిగా అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనడీ, కాంగో అధ్యక్షుడు శ్రీ కసవూబూకు ఒకఉత్తరం వ్రాసినట్లు ఇక్కడిఅధికారులు పేర్కొంటున్నారు.

అయితే శ్రీ కెనడీ తమ ఈ ఉత్తరంలో ఏమి వ్రాసింది ఇంకా తెలియరావడం లేదు. కాని ఈ అవకాశాన్ని సరిగ్గా ఉపయోగించామంటే కాంగో సమస్య పరిష్కారమయ్యే అవకాశం వున్నట్లు శ్రీ కెనడీ భావిస్తున్నట్లు తెలియవస్తున్నది.

శ్రీ షోంబే తన ఈ వేర్పాటు రద్దు ప్రకటనను సమితికార్యదర్శికీ, ఇటు కాంగో కేంద్ర ప్రభుత్వానికీ గూడా అందజేశారు. కోల్వేజీ నుంచి కటాంగానాయకులు తమకు ఒకఉత్తరం వ్రాశారని, అందులో ఈ వేర్పాటు రద్దు విషయం సూచింపబడినదని సమితి కార్యదర్శి శ్రీ థాంట్ ప్రకటించారు.

సమితి సేనలకు కటాంగా ఇచ్చే విమానం హక్కును శ్రీ షోంబే అంగీకరిస్తున్నా మన్నారని, ముందు వారు ఆ వేర్పాటును వెంటనే అమలు జరిపాలని శ్రీ థాంట్ స్పష్టంచేశారు. శ్రీ షోంబే ప్రకటనను ఆయన హర్షించారు.

కాంగోలో కేంద్రప్రభుత్వం సమావేశమై శ్రీ షోంబే ప్రతిపాదనను గూర్చి చర్చించింది అతనికి ఎటువంటి ప్రత్యుత్తరం ఇవ్వాలో ఈ సందర్భంలో చర్చింపబడినట్లు తెలుస్తున్నది.

శ్రీ షోంబే తన ప్రకటనలో తమకు క్షమాభిక్ష ఇవ్వవలసిందని, తనకు, తన మంత్రులకు రక్షణ సమకూర్చవలసిందని కోరారు.

దీనిపై కాంగో అధ్యక్షుడు కటాంగా నాయకులకు క్షమాభిక్షను తాము ఇస్తున్నట్లు కాంగో-కటాంగా, విలీనానికి, అనుకూలంగా దేశమంతటా ఆ వేర్పాటు తాము అమలుపరచడానికి సిద్ధంగా వున్నట్లు సమితికి తెలియజేశారు.

కాంగో నుంచి 2½ సంవత్సరాలుగా కటాంగా వేరుపడివుంది. దాన్ని అంతంచేయడానికి శ్రీ షోంబే తమ సంసిద్ధతను సూచిస్తూ నిన్న ఒక ప్రకటన చేశారు. తాను, తన మంత్రులు ఎలిజబెత్‌విల్లీకి తిరిగి వస్తామని, సమితితో సహకరించి పనిచేస్తామని గూడా శ్రీ షోంబే ఈ ప్రకటనలో విశదం చేశారు.

సమితిలో అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవెన్‌సన్ గూడా శ్రీ షోంబే ఈ ప్రకటనను అభినందించారు. కాంగో అభివృద్ధికి ఇక మార్గం ఏర్పడినట్లే అని గూడా ఆయన చెప్పారు.

కటాంగాలో సమితి సైనిక చర్యలు అంటూ ఏమీ కొత్తగా జరపడం లేదుగాని. సమితిసేనలు మాత్రం కోల్వేజీమీదకు పోతూనే వున్నాయి. భారతసేనలు వానలో వరదగా పొంగినవిధి అవతలవేరి కోల్వేజీని సమీపిస్తున్నాయి. సమితి సేనలమీద అక్కడ అక్కడ కటాంగా సేనలు కాల్పులు సాగిస్తూనే వున్నాయి.

### కోల్వేజికి 60 మైళ్లలో సమితి సేన

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 15: చివరి క్షణంలో ఏదన్న ఒప్పందం కుదిరితేతప్ప ఈవారాంతంలోగా కోల్వేజీని సమితిసేనలు వశపరచుకోవచ్చు, ఇప్పుడు సమితి సైన్యాలు ఈపట్టణానికి 60 కిలో మీటర్ల దూరంలో వున్నాయి. పట్టణంమీదకు పోటాపోటీగా నడుస్తున్నాయి.

సమితిసేనలకు కోల్వేజికి మధ్య 25 మైళ్ళ మధ్యన్న ప్రాంతంలోంది. ఇప్పుడు ఒక వంతెనను నిన్న కటాంగాసేనలు విరగకొట్టివేశాయి.

రోడీషియాకు పోయిన శ్రీ షోంబే ఇప్పుడు కోల్వేజీ చేరుకున్నారు. అక్కడికి పోవడానికే ఆయన ఎకోలో పోయినట్టు రూఢిగా తెలుస్తున్నది.

ఇలోగా కోల్వేజీకి సోయేనారిలో లువాబో వద్దవున్న వంతెనను సమితిసేనలు వశపరచుకున్నాయి.

కబుంబ్షీ ప్రాంతంలో, కొన్ని లయుధాలు గూడా సమితిసేనం వశమైనాయి.

కాంగోలో జాతీయసైన్యం తాలూకు కొంతసైన్యం ఎలిజబెత్‌విల్లీ చేరుకుంది.

### ఆలిర్‌లో మహిళా శిక్షణ శిబిరం

హైదరాబాద్, జనవరి 16: ఆలిర్ సంచాయతీ సమితి పరిధిలో ఆలిర్‌లో మూడు రోజులు మహిళా శిక్షణ శిబిరము నిర్వహించబడింది. 50 మందికి కుటుంబనియంత్రణ, శిశుసంక్షేమం, అల్పిక, కుట్టు, తదితర స్త్రీ సంక్షేమ కార్యాలలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భమున ఏర్పాటు అయిన శిక్షణ వర్గమునలో పరిధిలో సమితి అభివృద్ధి శ్రీ ఎ. పున్నారెడ్డి బహుమతులు అందిస్తారు. సమాజాభివృద్ధి కార్యక్రమాలలో శ్రద్ధ తీసుకోవలసిందిగా స్త్రీలను కోరారు.

## టెండరు నోటీసు

తుని మున్సిపల్ కమీషనరుగారిచే 29-1-63 వ తేదీ సా॥ 4-0 గంటల వరకు సుమారు రూ. 48,000 విలువ గల బిల్డింగు పనులు, రోడ్లు మెటల్ చేయుట రిటైనింగ్ గోడలు వగైరా పనులుచేయుటకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు ఫారములు మొదలగునవి మున్సిపల్ ఆఫీసులో తగు ఫీజులు చెల్లించి పొందవచ్చును. తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలో పొందవచ్చును.

(సం) ఎస్. జె. సుందరరావు,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు, తుని.

## కావలెను

మీరు మెట్రిక్యులేట్/ఎస్.ఎస్.ఎల్.సి. గా వుంటూ, సరకుల అమ్మకము ఉద్యోగము చేయ దలచుకొంటే మాకు దరఖాస్తు చేయండి. మాది నిత్యావసరమైన సరకులు అమ్మే బ్రిటిష్ ఫారము. మీ వయస్సు, ఎత్తు, తూకము, విద్యార్హతలు, యీ పనిలో అనుభవము-ఉన్నచో ఆ వివరములు, మీరు మాట్లాడగల భాషలు, తెలుపుచూ పూర్తి వివరములతో దరఖాస్తు చేయండి. రు. 1000 ల రొఖము సెక్యూరిటీగా చెల్లించవలెను. మేము మొదట 8 మొదలు 13 వారముల వరకు మీకు తర్ఫీదు యిస్తాము. అప్పట్లో దినము ఒకటికి రు 3/ వంతున అలవెన్సు యిస్తాము. నౌకరులో చేరినప్పుడు జీతము కమిషను కలసి నెలకు సుమారు రు. 120/- రాగలదు. మంచి శలవులవసతి, ప్రావిడెంటు ఫండు యేర్పాట్లు గలవు. మీ దరఖాస్తులను బాక్సు నెం. 105 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 కి వ్రాయండి.

## కావలెను

మేలు రకమునకు చెందిన మరియు జనప్రీతి అయిన జాప్సు, సాసెస్, స్క్వాష్‌లు, ఊరుగాయలు వగైరాలకు అనుభవం గల అమ్మకపు ఏజెంట్లు కావలెను. వివరాలకు: Dalmia (P) Ltd., T'Nagar: Madras-33.

## దండకారణ్య - బలంగిర్ కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు

నెం. కె బి/15జె/62/14-12-62 నకు సవరణ విషయమై

కొత్తవలస-బైలడిల్ల కొత్త రైల్వేలైను నిర్మాణ విషయమై కోరాపుట్ జిల్లాలోని VI గ్రూపుయందు సెక్షన్ 14/14లో (మైలు (14.45-14.79) (చైనేజి 75950-77800) టన్నెల్ నెం. 5 మట్టి పని చేయుట, పైలట్ హెడ్డింగును విస్తీర్ణపరచుట మరియు నానావిధ ఇతర పనులకు టెండర్లు అందుకొనబడు చివరి తేదీ 22-1-63 మ॥ 3 గంటలనుండి తేదీ 12-2-63 మ॥ 3 గంటలకు పొడిగించడమైనది. టెండర్లను బహిరంగముగా ప్రజల ఎదుట అదే రోజు సా॥ 3-30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు తేదీ 11-2-63 సా॥ 5 గంటల వరకు జారీచేయబడును. చీఫ్ ఇంజనీర్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, జగదల్‌పూర్.

## కర్నూలు పంచాయితీ సమితి - టెండరు నోటీసు

సీలు వేసిన టెండర్లు "K 2" ఫారము నద్దతిని ఈ దిగువ నుదహరించిన పనులకు గాను కర్నూల్ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో తేదీ 29-1-63 సాయంకాలము 4 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు ఆ టెండర్లు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే తెరువబడును.

| వరుస నెం. | పని పేరు | టెండరు ఫారం ఖరీదు | ప్రథమ ధరానత్తు |
|---|---|---|---|
| | | రు. | రు. |
| 1. | నన్నూరు - ఉయ్యలవాడ రోడ్డు 4 వ మైలునకు మెటలు రోడ్డు వేయుట-ఎస్టిమేటు రు. 15000 | 2-04 | 375 |
| 2. | నన్నూరు-ఉయ్యలవాడ రోడ్డు 5 వ మైలునకు మెటలు రోడ్డు వేయుట-ఎస్టిమేటు రు. 15000 | 2-04 | 375 |

కర్నూలు, 7-1-1963 } (సం) ఆర్. హరిహరరావు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు, కర్నూలు.

## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ నరియైన వర్తమానగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పొన్నుకార్డుపై మీకు ఇష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయు తేదీ, నేల వివరములున్నూ, మీ నరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశ్శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీకు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మికధ్యయోగ్యభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాకువారిగా వ్రాసి రు. 1.25 వ. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ఫలితములేవైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపై న పంపబడును. మా భోగట్టా తృప్తిగా లేనిఎడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP) JULLUNDUR CITY.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్సు శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం వరద నిరోధక సర్కిల్, పి. డబ్ల్యు. డి. ఏలూరు.

చిన్న టెండరు ప్రకటన

దిగువ తెలిపిన పనులకై సమోదుఅయిన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండరు కోరబడుతున్నవి. ఆంధ్రప్రదేశ్, ఏలూరు (పశ్చిమగోదావరిజిల్లా) లోని వరదనిరోధక సర్కిల్ సూపరింటెండెంటు ఇంజనీరుకు 1963 ఫిబ్రవరి 1 వ తేదీ సా॥ 4 గం॥లోగా అందునట్లు టెండర్లను పంపాలి. అదే రోజు సా॥ 4-15 గంటలకు హాజరు అయిన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవడం జరుగుతుంది.

ఏలూరులోని వరద నిరోధక సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం మేనేజరు నుండి 1963 జనవరి 19 తేదీ లగాయతు 1963 జనవరి 30 వ తేది వరకు దరఖాస్తుపై టెండరు షెడ్యూల్సు, యితర డాక్యుమెంట్లు పొందవచ్చు. దీనికై ప్రతి సెట్టుకు రు. 10-20 న. పై. (రూపాయలు పది, నయాపైసలు ఇరువది మాత్రమే) చెల్లించాల్సి ఉంటుంది. యెట్టి పరిస్థితులలోను యీ మొత్తాన్ని వాపసు చేయడం జరగదు.

| పని పేరు | డిపాజిటు చేయాల్సిన బయానా మొత్తం | పని పూర్తిచేయ వలసిన కాలం | కంట్రాక్టు పద్ధతి |
|---|---|---|---|
| | రు. | | |
| కలవలపల్లి వద్ద ఈదుముళ్ళదాం నుండి గుట్టవరకు గోకివాడ గిడ్డ ఎడమ వరదకట్టనువత్తుచేయడం | 4,775.00 | 9 నెలు (తొమ్మిది నెలలు) | కె-2 |

డి. సత్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీరు, వరదనిరోధక సర్కిల్, ఏలూరు.

## టెండరు నోటీసు నెం. 13

సింథటిక్ (డ్రగ్స్) ప్రాజెక్ట్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, హైదరాబాద్ నకు యీక్రింద వివరించిన పనులు చేయుటకై రాష్ట్ర పబ్లిక్ వర్క్సు డిపార్ట్‌మెంట్, రైల్వేలు, సెంట్రల్ పబ్లిక్ వర్క్సు డిపార్ట్‌మెంట్లయందు రిజిస్టరైన కంట్రాక్టర్లనుండియు మరియు ప్రతిభగల ఫారములనుండియు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

| వ. నెం. | పని పేరు | కంట్రాక్టు సుమారు మొత్తం | చెల్లించవలసిన ఎర్నెస్టు సొమ్ము | సేల్స్‌టాక్సుతో రొకం/ఎం.ఇ. గా చెల్లించవలసిన టెండర్ సెట్టువెల | పని పూర్తి కావలసిన కాలము |
|---|---|---|---|---|---|
| 1. | భవన నిర్మాణమునకు కావలసిన సాధారణమైన కాల్చిన ఇటుకలు నరఫరా చేయుట. ... | రు. ఒక లక్ష | రు. 2,500 | రు. 6.12 | 1963 జూలై |

టెండరు ఫారములు 1-2-1963 తేదీ సా॥ 3-30 గంటలవరకు అందుకొనబడును.

2. టెండర్లను ఈ క్రింది సంతకముదారునిచే 1-2-1963 తేదీ సా॥ 4 గంటలకు తెరువబడును.

3. షెడ్యూల్సు, స్పెసిఫికేషను వగైరాలతో నున్న టెండరు ఫారముల సెట్లు 1963 జనవరి 7 వ తేదీనుండి 1963 జనవరి 28 వ తేదీవరకు ఉ॥ 10 గంటలమొదలు సా॥ 3-30 గంటలవరకు ఆఫీసు పనిచేయు దినములలో విక్రయింపబడును.

4. తమ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు పర్చినవారు మాత్రమే ఈ పనికి టెండర్లు పెట్టుటకు అర్హులు.

5. ఎర్నెస్టు సొమ్ము: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌లో "ఇండియన్ డ్రగ్స్ & ఫార్మక్యూటికల్స్ లిమిటెడ్" ఖాతాకు చెల్లించవలెను. పై పేరున బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించినా కూడా అంగీకరించబడును.

"గాంధి భవన్", హైదరాబాద్, ఎ.పి., 28-12-62. } ఫార్ ఇండియన్ డ్రగ్స్ & ఫార్మక్యూటికల్స్ లి॥ (బి. వీరనాథ్‌రావ్) సింథటిక్ ప్రాజెక్టు ఇంజనీర్.



సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో రాజఘాట్‌లో మహాత్ముని సమాధిపై పూలమాల వుంచి భక్త్యంజలి ఘటిస్తున్న దృశ్యం.

## కృష్ణా, గుంటూరు జిల్లాలో సంజీవయ్య పర్యటన

హైదరాబాద్, జనవరి 15: కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఫిబ్రవరి 2వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు. వారు ఒక్కరోజు రాజధానిలోవుండి పిమ్మట గుంటూరు, కృష్ణాజిల్లాలలో పర్యటిస్తారు.

కాంగ్రెసు అధ్యక్షుల గుంటూరుజిల్లా పర్యటనలో కేంద్ర రక్షణఉత్పత్తి శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకూడా పాల్గొంటారని తెలుస్తోంది.

## అద్దెకు భవనములు

బాల అందమైన మరియు ప్రయోజనమైన స్థలము అద్దెకు లభించును

పాన్సెస్సాగర్ బండ్ క్రింద, నేత కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, ఎల్బిగూడ, హైదరాబాదుకు సమీపమున, మూడంతస్థులు మరియు దిగువ వసతులలో 10,500 చ. గజముల విస్తీర్ణంపై కట్టబడిన రెండు భవనములు—పూర్తి ప్రహరీ గోడలు గలవి—అద్దెకు లభించును.

(1) ఒక్క భవనములో ఆరు ఫ్లాట్లు—అనగా 3 వివాస గదులు, 2 వరండాలు, ఒక వంటగది, ఒక స్టోరు గది, ఒక స్నానపు గది మరియు ఒక డబ్ల్యు.సి. లుఒక్కొక్క ఫ్లాటులో గలవు.

(2) మరొక భవనములోగూడా-6 ఫ్లాట్లు అనగా 2 వివాస గదులు, 2 వరండాలు, ఒక వంట గది, ఒక స్టోరు గది, ఒక స్నానపు గది మరియు ఒక డబ్ల్యు.సి.లు ఒక్కొక్క ఫ్లాటులో గలవు.

4000 చ.గ. విస్తీర్ణంగల భూమిలోగల సదరు రెండు భవనములను యిజరాపై నూడు సం॥ములకు తక్కువగాని కాలమువరకు తీసికొనవర్లు గోరడమైనది. లేక ఈ భవనమునకు తూర్పునగల 6000 చ.గ. మిగతాభూమిని భవనములకెదురుగ వున్న అస్ఫాల్టు రోడ్డుతోగూడ లేక పై భూమిమినహాయించి క్రయమునకు కొనదలచినను అంగీకరింపబడును. ఇతరవివరములను మిల్లుయొక్క జనరల్ మేనేజరు వద్దనుండి పొందవచ్చును. అర్జీలను సీల్డు కవర్లలో పంపవలయును. అర్జీలను 27-1-63 వ తేదీ సా॥ 5 గంటల వరకు అందుకొనబడును.

ఫోన్ నెం.: 74446. } జనరల్ మేనేజర్, నేత మిల్సు, హైదరాబాద్.

## గుత్తి పంచాయితీ సమితి, గుత్తి (అనంతపూర్ జిల్లా)

టెండరు నోటీసు

RC. నెం. 72/63A 5-1-63

గుత్తి పంచాయితీ సమితి, (అనంతపూర్ జిల్లా)కు "ఫర్నిచర్ సరఫరా"కు పి.డబ్ల్యు.డి. ఎం. ఇ. ఎస్., హైవేస్‌లో రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు ఖ్యాతిగల సంస్థలవద్దనుండి దిగువ సంతకపుదారునిచేత సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండర్లు తేదీ 25-1-63 మ॥3 గంటలవరకు కోరబడుచున్నవి.

2. టెండర్లు తేదీ 25-1-63 సా॥4 గంటలకు తెరువబడును.

3. పరిమాణముల షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషన్లతోగూడిన టెండరు ఫారములకు రు. 2-04 లను (సేల్సుటాక్సుతో సహా) చెల్లించి గుత్తి పంచాయితీసమితి మానేజరు వద్దనుండి అన్ని పనిచేయు దినములలోను పొందవచ్చును. ఈ సొమ్ము తిరిగి యివ్వబడదు.

4. ఎర్నెస్టుసొమ్ము రు. 175 (నూట డెభ్బై అయిదు రూపాయలు మాత్రము) లను గుత్తి సబ్‌ట్రెజరీలో చెల్లించవలెను. లేక గుత్తి పంచాయితీ సమితిలో సగదూన చెల్లించి, చలానాను లేక మినలేనియస్ రసీదును టెండరుతోపాటు జతపరచవలెను. పై షరతులులేని టెండర్లను నిరాకరించబడును.

5. జయముపొందిన టెండరుదారు అదనపు సెక్యూరిటీ డిపాజిట్టుక్రింద రు. 175 (నూటడెభ్బై అయిదు రూపాయలు మాత్రం) చెల్లించవలెను.

6. ఎం. డి. ఎస్. ఎస్. మరియు స్పెసిఫికేషన్లప్రకారము పనిని జరుపవలెను.

7. ఫర్నిచరు సరఫరాచేయుటకు ఆఖరుతేదీ 15-2-63 లేక అంతకుముందు.

8. దిగువ సంతకపుదారునికి పూర్తి లేక కొంత టెండరునుగాని ఏ కారణములు తెలుపకయే అంగీకరించుటకు లేక నిరాకరించు అధికారము పొందియున్నారు.

9. కంట్రాక్టు సరూపా కె-2.

వల॥ ఎం. అనంతనారాయణశాస్త్రి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

## విశ్వవిద్యాలయ హాకీలో గుజరాత్ పైఉస్మానియా గెల్పు

కటక్, జనవరి 16: దక్షిణమండలం అంతర్విశ్వవిద్యాలయ హాకీ టూర్నమెంటులో నేడు ఉస్మానియా జట్టు గుజరాత్ జట్టును ఒకేఒక గోలుకొట్టి ఓడించింది. దీనితో ఉస్మానియా సెమి ఫైనల్స్‌కు చేరింది. ఆపోటీ ఇవ్వాళ నరుగుతుంది.

నిన్న జరిగిన ఇంకొకపోటీలో మద్రాస్ 4.2 గోలులతో అన్నామలైని ఓడించింది. దీనితో మద్రాస్ కూడా సెమిఫైనల్సుకు చేరింది. మద్రాస్-నేషనల్ డిఫెన్సు అకాడమీల మధ్య రెండవ సెమిఫైనల్‌పోటీ రేపు జరుగుతుంది.

## హైదరాబాద్ అథ్లెటిక్ పోటీలు

హైదరాబాద్, జనవరి 16: నగర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటైన అథ్లెటిక్ పోటీలు నిన్నటితో ముగిశాయి. 200 పైచిలుకు మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో, పురుష విభాగంలో సెంట్రల్ రైల్వేకుచెందిన షేక్‌మహబూబ్, స్త్రీల విభాగంలో మహబూబియా గరల్స్ హైస్కూలుకు చెందిన జయలక్ష్మి ఉత్తమ క్రీడాకారులుగా ఎన్నిక గన్నారు.

బాలికలలో మజీదియా గరల్స్‌స్కూలుకు చెందిన అజ్రా, బాలురలో రైల్వే స్కూలుకు చెందిన వెంటారావు అగ్రస్థానాలు సాధించుకొన్నారు.

200 మీటర్లు, 100 మీటర్లలోకూడా ప్రథముడుగా వచ్చిన సికందరాబాద్ కాలేజి విద్యార్థి హబీబుర్ రహ్మాన్ పరుగులో నగరం మొత్తంమీద అద్వితీయుడు అనిపించుకొన్నాడు. 100 మీటర్ల దూరం అతడు 11.5 సెకండులో పరుగెత్తాడు.

బహుమతి ప్రదాన సభకు పోలీస్ ప్రధానాధికారి ఎ. కె. కె. నంబియార్ అధ్యక్షత వహించారు. వారి సతి శ్రీమతి లక్ష్మి బహుమతులు పంచిపెట్టారు.

## వాలీబాల్ సంఘాధ్యక్షతకు చెన్నారెడ్డి రాజీనామా

హైదరాబాద్, జనవరి 16: ముల్తానీ పురాలోని కేంద్రవాలీబాల్ సంఘాధ్యక్షపదవికి మంత్రి ఎం. చెన్నారెడ్డి రాజీనామా ఇచ్చారు.

## విజయవాడ క్రికెట్ పోటీల ఫలితాలు

విజయవాడ, జనవరి 14: రాష్ట్ర ఆటగాడు బి. ఆర్. పటేల్ బవులింగ్ ప్రతిభద్వారా తనజట్టుగు విజయవాడ ఎలెవన్‌కు భజరంగ జ్యూట్‌మిల్స్ గుంటూర్‌పై ఘన విజయం చేకూర్చాడు. ఇందువల్ల విజయవాడ ఎలెవన్స్ వెల్‌కం క్రికెట్ టోర్నమెంట్ సెమిఫైనల్ ఘట్టం చేరగలిగారు. పరాజితులలో రాష్ట్రఆటగాడు మస్తానురావు బాగా ఆడారు. స్కోరు: భజరంగ జ్యూట్‌మిల్స్, గుంటూరు: 57 (మస్తాన్‌రావు 24 నాటౌట్. బి. ఆర్. పటేల్ 18 పరుగులకు 5 వికెట్లు తీశారు.)

విజయవాడ ఎలెవన్స్: 7 వికెట్లకు 60 (శాస్త్రి 25, ప్రసాద్ 15 నాటౌట్) పార్థసారథి 3కి 25)

11వ జరిగిన వెల్‌కం క్రికెట్ టోర్నమెంటులో శ్రీరామా క్రికెట్‌క్లబ్, ఏలూర్ టి. నరసింహారావు బ్యాటింగ్ ప్రతిభవల్ల శ్రీరామా క్రికెట్ న్యూస్పైన్స్ కాలేజీ, హైదరాబాద్‌పై ఒక్కవికెట్టు తేడాలో గెలువగలిగారు. వివిధ పరిస్థితులలో విజేతల ఆఖరు బ్యాట్‌మన్ టి. నరసింహారావు బాగా ఆడినారు. పరాజితులలో నిస్సార్ బ్యాటింగ్ ప్రేక్షకుల ప్రశంస పొందింది. స్కోరు: న్యూస్పైన్స్ కాలేజీ, హైదరాబాద్: 151 (నిస్సార్ 52, భవనారాయణ 33, సత్తార్ 25, ప్రసాద్ 28కి 4, శాస్త్రి 3కి 34).

శ్రీరామ క్రికెట్‌క్లబ్: ఏలూరు: 9 వికెట్లకు 152 (సుధీర్ 46, నరసింహారావు 29 నాటౌట్, శ్రీనాథ్ 35కి 4, సత్తార్ 33 కి 3 వికెట్లు)

## అలహాబాదులో వివేకానంద రోడ్డు

అలహాబాదు, జనవరి 15: నగరంలోని ప్రధాన మార్గాపైన హేస్టింగ్ రోడ్డుకు 'స్వామి వివేకానంద మార్గం' అని పేరు మార్చాలని నేడు అలహాబాదు పురపాలకసంస్థ నిశ్చయించింది.

# రాష్ట్రవార్తలు

## కాకినాడ

కాకినాడ తాలూకా గ్రామోద్యోగుల మహాసభలో గ్రామోద్యోగులందరూ దేశంలోని నేటి అత్యవసర పరిస్థితి తీరేవరకూ ప్రతినెలా ఒకరోజు వేతనాన్ని రక్షణనిధికి ఇచ్చేందుకు తీర్మానించారు. సభకు జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ యం. సూర్యారావు అధ్యక్షత వహించారు. బాకీలు బాబితాలు తయారు చేయుటకు ఆటంకంగాఉన్న లాండ్ రిడెమ్పా రికవరీ ఆక్టులో సవరణలు చేయాలని ఈ సభ ప్రభుత్వాన్ని అర్థించింది. పాత కార్యవర్గాన్నే తిరిగి ఈ సంవత్సరం ఎకూడా ఎన్నుకున్నారు.

* * *

తూర్పు గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ యూనియన్‌వారు ఇటీవల కాకినాడలో రెండు రోజులు సమావేశమై, ప్రభుత్వం వందలాది ఉపాధ్యాయులను తొలగిస్తూ చేసిన ప్రకటనకు విచారము తెలియజేయుచూ, అట్టి అర్హులను నిలుపుదల చెయ్యవలసినదిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. యూనియన్ అధ్యక్షులు శ్రీ కొరిపెల్ల వీరన్నచౌదరి అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో స్వర్గీయ శ్రీ మల్లిఖార్జుడి పళ్ళంరాజు, శ్రీ త్రివుర్నేని గోపీచంద్‌గార్లకు జోహార్లను అర్పించారు.

జిల్లా సహాయ కార్యదర్శి, శ్రీ మారెళ్ళపూడి వీరభద్రరావు వచ్చిన సభ్యులకు స్వాగతమిచ్చిరి.

జిల్లా కార్యదర్శి శ్రీ అయ్యగారి వేంకటరావు అధ్యర్యమున కేంద్ర ప్రభుత్వంవద్ద నుండి వచ్చిన ప్రశ్నావళికి ఉపాధ్యాయ ప్రతినిధులు సమాధానాలు రూపొందించి సిద్ధపరిచారు.

శ్రీ డొంకాడ సత్యనారాయణమూర్తి, శ్రీ వై. వి. శర్మ, శ్రీ జి. వి. శేషగిరి, శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ యం. అప్పయ్యశాస్త్రి ప్రభృతులు ఉపన్యసించారు. సమితులతో బాటు మునిసిపాలిటీలలోని ఉపాధ్యాయులకు కూడా, అతి త్వరలో నూతన వేతనములు ఇప్పించవలసినదిగా తీర్మానించిరి.

## గుడివాడ

సమాజవాది యువజనసభ ఆంధ్ర ప్రదేశ్ శాఖ మహాసభలు గుడివాడలో డిశంబరు 22 నుండి 24 వరకు జరిగాయి. శ్రీ సురమౌళి బి. ఏ. బి. ఎల్. అధ్యక్షత వహించారు.

శ్రీ కర్లపాలెంగారు సమాజవాది యువజనసభ కార్యక్రమాలను గురించి వివరించారు.

సాంఘిక దురాచారాలను నిర్మూలించటానికి యువజనులు ముందుకు రావాలని చైనా దుర్రాక్రమణను ప్రతిఘటించడానికి ఏ దేశాలు ఎట్టి సాయంచేసినా స్వీకరించాలని మొదలైన కొన్ని తీర్మానాలు మహాసభ ఆమోదించింది.

ఈ క్రిందివారితో నూతన కార్య నిర్వాహకవర్గాన్ని మహాసభ ఎన్నుకొన్నది.

శ్రీ జి. వి. కృష్ణారెడ్డి బి. ఏ. బి. ఎల్. ప్రధాన కార్యదర్శి, శ్రీ కర్లపాలెం సహాయ కార్యదర్శి, కుమారి సులోచన-సహాయ కార్యదర్శిని. కార్యవర్గ సభ్యులు:—శ్రీయుతులు సజ్జా అర్జునరావు, మోదుగుల పాపిరెడ్డి, శ్రీ సాయిబాబ నుల్లయ్య, శ్రీరాములు, గౌరీ శంకరశర్మ, ఆలూరు నరసింహారావు, శివ రత్నగిరి గోస్వామి, కరణం రామమూర్తి, సురమౌళి, జి. నారాయణరెడ్డి, జాన నాగేశ్వరరావు.

## బ్రాహ్మణకోడూరు

డిశంబరు 23 వ తేదీన గుంటూరుజిల్లా హిందీ ప్రచారకమండల సాధారణ సభ్యుల వార్షిక సమావేశం తెనాలి హిందీ ప్రచారక విద్యాలయ భవనంలో జరిగినది. శ్రీ బోయపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ప్రతిహైస్కూలునకు మొదటిగ్రేడు హిందీ పండితుని పీరియడులతో నిమిత్తం లేకుండా నియమించాలని, హయ్యర్ సెకండరీ స్కూలులో పీరియడులతో నిమిత్తం లేకుండా హిందీ పండితులకు రు. 15—00 ల భత్యాన్ని ఇవ్వాలని, బి. కాం. తరగతుల్లో హిందీ భాషా పఠనము మూడు పీరియడుల సంఖ్యను ఎక్కువ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

శ్రీ బోయపాటి నాగేశ్వరరావు అధ్యక్షులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ—ఆంధ్ర, హైదరాబాదునకు ఈ మండలి ప్రతినిధులుగా ఈ క్రింది 5 గురిని ఎన్నుకున్నారు.

వారు శ్రీయుతులు చావలి కోటేశ్వరరావు, మక్కపాటి వెంకటరత్నం, మాలెంపాటి ధర్మారావు, అవుల వెంకట రమణయ్య, సూర్యదేవర వెంకట సుబ్బయ్య.

కార్యదర్శి మక్కపాటి వెంకటరత్నం వందన సమర్పణ కావించారు.

## కర్నూలు

డిశంబరు 24 వ తేదీన కర్నూలు పురపాలకోన్నత పాఠశాలయందు ఉపాధ్యాయ వర్గముచే కు గ్రామవాస్తవ్యులు శ్రీ బచ్చు సుబ్బరాయుడు గుప్తగారికిని, శ్రీ అష్టావధాని శ్రీపుల్లాపంతులవేంకటరామశర్మగారికిని సత్కారము చేయబడినది.

శ్రీ యుత బచ్చు సుబ్బరాయుడుగారు 'అభినవ సీతా రావణ సంవాద ఝరి' అను సంస్కృత పద్య కావ్యమును చరిత్ర కవిత్వ శైలిలో వ్రాశారు. ఆ గ్రంథమునకు శ్రీ వేంకటరామశర్మ ఆంధ్ర టీకను వ్రాసిరి. పై కావ్యము నావిష్కరించు సందర్భమున వీ రిరువురకు సత్కారము జరిగినది.

సభకు శ్రీమాన్ వై. రాఘవాచార్యులు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. వేంకటేశ్వర్లు సత్కార సంఘాధ్యక్షులుగా కవిగారికి, టీకా కర్తకు నూతన వస్త్రములు బహూకరించిరి. కవిగారికి "చిత్ర కవిరత్న" బిరుదు ఇవ్వబడింది.

బ్రహ్మశ్రీ డి. వి. నరసింహాశర్మ, పేకు దావూదుగార్లు పద్య రత్నములతో కవిగారిని ప్రశంసించిరి. శ్రీ ఎన్. హోజీపీరావేజ ప్రత్యేకముగా నూత్న వస్త్రములు బహూకరింపబడెను.

## విజయవాడ

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా అస్పృశ్యతా నివారణ మహాసభ తిరువూరులో డిశంబరు 23 వ తేదీన తాలూకా హరిజన సేవక్ సంఘం ఆధ్వర్యాన జరిగింది.

శ్రీయుతులు కోటగిరి వెంకటకృష్ణారావు (గంపలగూడెం కుమార రాజా), పూటుకూరి నరసింహారావు ఆంధ్రప్రదేశ్ హరిజన సేవక్ సంఘ కార్యదర్శి) మున్నగువారితోపాటు మందిర, తిరువూరు తాలూకాలలోని అనేకమంది కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు.

శ్రీ మారుకుంట్ల వెంకటప్పయ్య మహాసభను ప్రారంభించారు. ప్రఖ్యాత ఆంధ్ర నాయకులు శ్రీ చెరకువాడ వెంకటనరసింహం పంతులు అధ్యక్షత వహించారు. శ్రీ పూటుకూరి నరసింహారావు వందన సమర్పణ కావించారు.

## తిమ్మాపురం

తిమ్మాపుర గ్రామ 'పాల నరఫరా సంఘ' ప్రారంభోత్సవ సందర్భమున ఏర్పాటు చేయబడిన సదస్సునకు మందిర కార్యదర్శి శ్రీ పి. ఉపాపతి అధ్యక్షత వహించారు. పాల సరఫరా సంఘానికి (శ్రీ బి. నాగరాజరావు) బి. డి. వో. కంబదూరు) ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భమున వా రిరువురికి చేయబడిన నూలు పోగులను వేలం వేయగా (శ్రీ కె. హనుమంతయ్య (ఉపాధ్యాయుడు) రు. 15.00 లకు వేలం పాడిరి. ఆ సొమ్ము రక్షణ నిధికి యివ్వబడెను.

## సత్తెనపల్లి

డిశంబరు 29 వ తేదీన గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచిని ఇచట శ్రీ పెమ్మరాజు కోటేశ్వరరావుగారిచే ప్రారంభోత్సవం జరుపబడింది. శ్రీ దొడ్డా గంగిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వన్నెగంటి రెడ్డమ్మ (సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు), శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ. శ్రీ ఆలవీరారెడ్డి, శ్రీ వి. సత్యనారాయణచౌదరి (డిప్యూటీ రిజిస్ట్రారు, నర్సరావుపేట), డాక్టరు రత్నాకరం శ్రీనివాసాచార్యులు, శ్రీ పి. నారాయణస్వామి (బ్యాంకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు), శ్రీమతి సాధువమ్మ ఉపన్యసించారు. శ్రీ బి. పాపారావు (సెంట్రల్ బ్యాంకు కార్యదర్శి) వందన సమర్పణ చేశారు. సభానంతరం తేనీటివిందు జరిగినది.

## గాజులమండ్యం

గాజులమండ్యం విశాల సహకార పరపతి సంఘం పాలకవర్గం ఎన్నికల్లో యీ క్రింది కొరు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. వారు (రియుతులు రెడ్డివారి వెంకటరెడ్డి, గో. సుబ్బరామిరెడ్డి, జి. రామచంద్రారెడ్డి, పి. వెంకటరెడ్డి, పి. నారాయణరెడ్డి, ఎ. కృష్ణారెడ్డి, జి. ఎర్రారెడ్డి, వై. నాగిరెడ్డి, బి. ఎల్లప్పరెడ్డి.

డిశంబరు 30 వ తేదీన సంఘం మహాజనసభ వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

## చూచికొండ

అనకాపల్లి పట్టణ తాలూకా కాంగ్రెసు కమిటీ సంయుక్త సమావేశం చూచికొండ గ్రామంలో తాలూకా కాంగ్రెసు కార్యదర్శి డా॥ కె. రామబోగినాయుడు భవనంలో డిసెంబరు 23 వ తేదీన జరిగినది. కాంగ్రెసు ఆఫీసు యిన్‌ఛార్జి శ్రీ వేల్పుల రామారావు జమాఖర్చుల వివేదిక చదివారు.

సాయంత్రం చూచికొండమండల కాంగ్రెసు అధ్వర్యాన బహిరంగసభ జరిగినది. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఉప్పల శ్రీ రామమూర్తి అధ్యక్షతవహించారు. తాలూకాకాంగ్రెసు కార్యదర్శి, శ్రీ చి॥ రఘురాం, దిలీప్, అశోక కుమారులు, శ్రీ కర్రి సరదేశినాయుడు, శ్రీ నెల్లిపంటి సెంటయ్య ఉపన్యసించారు. సభలో సభికులు 120.00 రొక్కం, ఒకబంగారు ఉంగరం సమర్పించబడినది. పూలమాలలు, అ

# ఢిల్లీకి భూటో ఆగమనం

## విమానాశ్రయంలో పాక్ ప్రతినిధివర్గానికి స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 15: కాశ్మీర్ మొదలైన భారత్-పాక్ సమస్యలను గురించి చర్చించే నిమిత్తం పాకిస్తాన్‌నుంచి పాక్ పరిశ్రమలమంత్రి శ్రీ భూటో నాయకత్వాన 9 మంది సభ్యులతోడి ఒక ప్రతినిధివర్గం వేడు ఇచ్చటకు వచ్చింది.

పాలం విమానాశ్రయంలో ఈ ప్రతినిధి వర్గానికి భారత ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్, కామన్‌వెల్త్ శాఖ కార్యదర్శి శ్రీ గుణదేవ్‌లూ, పాక్‌లో భారత రాయబారి శ్రీ పార్థసారథి స్వాగతం ఇచ్చారు.

ఢిల్లీలో పాక్ రాయబారి శ్రీ ఆగాహిలాలీ, బ్రిటిష్ రాయబారి సర్ పాల్‌గోర్‌బూత్‌లు గూడా విమానాశ్రయానికి వచ్చారు.

విమానాశ్రయంలో ఒక ప్రకటనచేస్తూ, రావల్‌పిండిలో జరిగిన మంతనాలద్వారా ఢిల్లీలో ఈ మంతనాలు కొనసాగడం సమంజసంగా వున్నదని, ఇగ్గడ జరిగే ఈ సమాలోచనలవల్ల సత్ఫలితాలు కల్గవచ్చునే తాను భావిస్తున్నానని శ్రీ భూటో అన్నారు.

"భారతదేశం, పాకిస్తాన్‌మధ్య ముఖ్యంగా లేవలసివున్న సమస్య కాశ్మీర్ సమస్య అని నేను చేరే చెప్ప నవసరం లేదు. కాబట్టి ఈసమస్య పరిష్కారం అయితే ఉభయదేశాలవారికి శుభోదర్కంగావుంటుంది" అన్నారు.

ఈ సమస్యా పరిష్కారం నిమిత్తం జరుగుతున్న ప్రయత్నాలు హృదయోద్దీపనంగా వున్నాయని, ఇదే పరిష్కారం కావాలన్న కోరిక పర్వతా కన్పిస్తున్నదని, ఇది జరిగినవాడు ఉభయదేశాల ప్రజలు తమతమ అర్థికాభివృద్ధి కోసం తమతమ సర్వశక్తులను ధారపోయడం సాధ్యం కాగలదనిగూడా ఆయన చెప్పారు.

సర్దార్ స్వరణ్ సింగ్‌గూడా ఈ సందర్భంలో ఒక చిన్న ప్రకటనచేస్తూ ఇప్పుడు జరుగుతున్న మంతనాలవల్ల ఈ అన్నిసమస్యలు మధ్యగా పరిష్కారం కాగలవన్న ఆయాన్ని అభివ్యక్తంచేశారు. మా ప్రయత్నము, మా కోరిక అదే అన్నారు.

శ్రీ భూటో స్వాగతమర్యాదలు జరపడంతనకు ఆనందంగా వున్నదని, రావల్‌పిండిలో ప్రారంభమైన మంతనాల కొనసాగింపునకు తాను ఆత్రుతతో ఎదురు చూస్తున్నానికూడా సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పారు.

ఉభయ ప్రతినిధివర్గాలమధ్య మంతనాలు రైల్‌భవన్‌లో జరుగుతాయి. ఇవి నాలుగ్రోజులు జరగవచ్చుననుకుంటున్నారు. ఢిల్లీలో వుండగా శ్రీ భూటో రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూనుగూడా కలుసుకుంటారు. రేపు సాయంత్రం పాకిస్తాన్ హైకమిషనర్ ఈ ప్రతినిధివర్గానికివిందుచేస్తారు. అతర్వాత రైల్వేమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఆతిథ్యాన్ని స్వీకరిస్తారు.

ఢిల్లీ లిటిల్ థియేటర్ బృందంవారు షేక్స్‌పియర్ వ్రాసిన 'ఒథెల్లో' నాటకం ప్రదర్శించారు. ప్రధాని నెహ్రూ, ఇతర మంత్రులు హాజరైనారు. నటకుల బృందాన్ని ప్రధాని అభినందిస్తున్నప్పటి చిత్రం.

# రాష్ట్రాల సత్వరాభివృద్ధికి కేంద్రంనుంచి అప్పులు

## ముఖ్యంగా వ్యవసాయం, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు: ప్రణాళికాసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 15:

వచ్చే ఆర్థికసంవత్సరంలో రాష్ట్రాలకు కొన్ని ముఖ్యమైన రంగాలలో సత్వరాభివృద్ధిని సాధించేనిమిత్తం "అప్పులు" ఇవ్వాలన్న ప్రతిపాదనను ప్రణాళికాసంఘం ఆమోదించిందని తెలిసింది.

ఈ ప్రతిపాదనను అనుసరించి ప్రధానంగా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు రు. 25 కోట్లు, విద్యుచ్ఛక్తి అభివృద్ధి కార్యక్రమాలకు రు. 25 కోట్లు అప్పులుగా ఇవ్వవలసి ఉంటుంది.

1963-64 సంవత్సరం తృతీయ పంచవర్ష ప్రణాళికలో కీలకమైనది కావటం చేత, ప్రణాళిక లక్ష్యాలను సకాలంలో అందుకొనడానికి ఈఏడు చెప్పకోతగ్గ అభివృద్ధి సాధించవలసి ఉండటంచేత ఈపనిచేస్తున్నారు.

పరిశ్రమలు, గనులు, ఇంధనద్రవ్యాలు, రవాణా, కమ్యూనికేషన్లు మొదలైన రంగాలకు కూడా ఇలాంటి అప్పులుఇచ్చే విషయం పరిశీలించవచ్చునని తెలుస్తోంది.

జాతీయ అభివృద్ధిమండలి స్థాయీసంఘం ఈమాసం సమావేశమైనప్పుడు, ఈ ప్రతిపాదనను ఆమోదించటంతోపాటు, ప్రస్తుత అసాధారణ పరిస్థితి దృష్ట్యా వచ్చే ఆర్థిక సంవత్సరంలో అభివృద్ధి పథకాల నిర్వహణకు కావలసివచ్చే అదనపు ద్రవ్యవనరులను గూర్చి కూడా చర్చించవచ్చు.

దేశరక్షణ; అభివృద్ధిఅన్న జంట లక్ష్యాలను సాధించడానికి ఈ ఏడాదిలో అభివృద్ధి కార్యక్రమాలకోసం వినియోగించవలసిన కనీస పెట్టుబడులను ప్రణాళికాసంఘం ఇదివరకే నిర్ణయించింది.

దేశరక్షణశక్తిని, ఆర్థికవ్యవస్థను పటిష్టం చేయడానికి జరుగవలసిన కృషి దృష్ట్యా ఈ 18 వ తేదీన ఏర్పాటు కానున్న స్థాయీసంఘ సమావేశం ముఖ్యమైనదని భావిస్తున్నారు. 1963-64 సంవత్సరానికి రాష్ట్రాలు, కేంద్రం తయారుచేసుకున్న ముసాయిదా పథకాలను, తదితర విషయాలనుకూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

విద్యుచ్ఛక్తి, రవాణా, పరిశ్రమలువంటి ప్రధానమైన వరంగాల విషయంలో పథకాలను తగ్గించటం జరుగదనీ, అయితే వస్తుతాపరాలకు అనుగుణంగా కొన్ని ప్రాధాన్యాలను పునర్వ్యవస్థీకరించటం జరుగుతుందనీ అభిజ్ఞులు నొక్కి చెబుతున్నారు.

స్థాయీసంఘం సిఫార్సులను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం వచ్చే ఏటి పన్నులను, తదితర రెవెన్యూ చర్యలను నిర్ణయిస్తుందని కూడా నీరు అంటున్నారు.

## పాక్ విదేశాంగమంత్రి ప్రకటన

కరాచీ, జనవరి 15: 1961 లో సోవియటేతరులతో చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి పాకిస్తాన్ సోవియట్ రాజకు ఆయుధాలు సరఫరా చేసినట్లు పాక్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మదాలీ నేడు వ్యక్తం చేశారు.

# న్యూటన్ భూమ్యాకర్షణ సిద్ధాంతంలో సవరణలు

## రష్యన్ శాస్త్రజ్ఞుని పరిశోధన

మాస్కో, జనవరి 15. న్యూటన్ భూమ్యాకర్షణ సూత్రాన్ని సవరించినందుకు మాస్కోగనుల ఇంజనీర్, శ్రీ ఎవ్‌గెని అలెగ్జాండ్రోవ్‌కు 'ప్రావ్దా' జోహార్లు అర్పించింది.

ఏళ్ల తరబడిని కృషిచేసిన తదనంతరం శ్రీ అలెగ్జాండ్రోవ్ 300 వాటి న్యూటన్ సూత్రాలలో సవరణలను కనుగొన్నారని ఇంక మీదట రష్యన్ పాఠ్యగ్రంథాలలో న్యూటన్ పేరుతో పాటు వారిపేరు కూడా అచ్చువేయబడుతుందని 'ప్రావ్దా' తెల్పింది.

# టిబెట్టులో బలవంతంగా ప్రజకు సైనికశిక్షణ

## చైనా ఉత్తర్వు: ఉత్తర సిక్కిం సరిహద్దులో సైన్య సమీకరణ

డార్జిలింగ్, జనవరి 15:

టిబెట్టులో 14-42 సంవత్సరాల వయస్సుల మధ్యవున్న అందరిని చైనా విధిగా సైన్యంలో చేరాలని శాసించడమేగాక, వారికి గట్టి శిక్షణనుగూడా నూరిపోస్తున్నది.

ఆటోమేటిక్ ఆయుధాల వినియోగంలో వారికి ఇప్పుడు ముమ్మరంగా తరిఫీదు ఇస్తున్నారు.

దలైలామాభవనం పోటాలాసౌధం, వంచన్ లామా ఇల్లు షిగట్సేభవనం ఈరెండు ఇప్పుడు సైనిక కార్యాలయాలుగా మార్చబడినాయి.

ఇది పాటాలాభవనం ప్రక్కగా చైనా ప్రభుత్వం పెద్ద కట్టడాన్ని నిర్మిస్తున్నది.

నాథులాకనుమవద్ద వున్న యాటుంగ్ పూర్వం మంచి మార్కెట్టు కేంద్రంగా వుండేది. ఇప్పుడు అది పూర్తిగా సైనికస్కంధావారంగా మారిపోయింది. 40 వేల చైనా సైన్యం ఇప్పుడు అందులో విడిసివుంది.

అంతేగాక ఉత్తర సిక్కిం లో లాఛెన్ లాఛుంగ్ సరిహద్దుల పొడుగునా చైనా సైన్యాలు కేంద్రీకరింపబడినట్లు కూడా వార్తలు వస్తున్నాయి.

చుంబిలోయలో తాము ఆక్రమించుకున్న ప్రదేశాలనుగూడా చైనా పటిష్టం చేసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# కాశ్మీర్ పరిష్కారంపట్ల జాగ్రత్తతో కూడిన ఆశాభావం

## పాక్ విదేశాంగమంత్రి ప్రకటన: భారత్ నిజాభిప్రాయంతెల్సుకోడానికేమంతనాలు

కరాచీ, జనవరి 15: కాశ్మీరు విషయంలో పరిష్కారం కుదరగలదన్న ఆశాభావం ఉన్నప్పటికీ అందలోని ఇబ్బందులు జాగ్రత్తగా గమనించే వున్నామని పాకిస్తాన్ విదేశవ్యవహారాల మంత్రి శ్రీ మహమ్మద్ అలీ నేడు లాహోరులో విలేఖరులతో అన్నారు. కాశ్మీరు గురించి అసలు భారత్‌కు గల నిజమయిన వుద్దేశాలేమో తెలుసుకోదలచామని చెప్పారు.

న్యూఢిల్లీలో రేపు కాశ్మీరు, తత్సంబంధ విషయాలు గురించి భారత-పాకిస్తాన్ మంత్రి వర్గస్థాయి సమావేశం ద్వితీయ ఘట్టం ప్రారంభం కానున్న సందర్భంలో విలేఖరులు కోరికపై వ్యాఖ్యానిస్తూ శ్రీ అలీ ఇంకా ఇలా అన్నారు:

"కాశ్మీరు పరిష్కారానికి ప్లెబిసైట్ మార్గం కాబోదని నెహ్రూ అన్నారు. కాని ఆయన చేసే పరస్పర విరుద్ధ ప్రకటనలను ప్రస్తుతం నేను ప్రస్తావించబోను. ఆయన ఒకసారి ఒకవిధంగాను, మరోసారి ఇంకోవిధంగాను, మాట్లాడుతారు. కనుక ప్రస్తుతానికి ఆయనను అలా వదలివేద్దాం."

చర్చలు విఫలమయితే పాకిస్తాన్ ఏం చేయబోతున్నది? అన్న ప్రశ్నకు సమాధాన మిస్తూ "వంతెనవచ్చాక గదా దాటేది" అన్నారు. ఏ మయినా, పరిష్కారం కుదరకపోతే సమస్య అలా స్తంభించి వుండిపోవడానికి పాకిస్తాన్ అంగీకరించదని స్పష్టంచేశారు. సత్వర పరిష్కారానికి పాకిస్తాన్ వత్తిడి చేసినట్లయితే పొరుగు మిత్రులు ఎదురుదెబ్బ తిస్తారా? అని ప్రశ్నించగా 'అలా తాము భావించడం లేదని' చెప్పారు.

కాశ్మీరు సహా వివిధసమస్యలపై పాక్ వైఖరిని విశదీకరించడంకోసమే విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యస్. కె. డెల్వాని విదేశాలకు వెళ్లారని తెలియజేశారు.

ఇదిలావుండగా పత్రికల కందుతున్న వార్తలను చూడగా, భారత ప్రతిపాదన లేవో ఖచ్చితంగా తెలుపమని కోరవలసిందిగా శ్రీ జుల్ఫీ. ఎ. భుట్టోకు ఆదేశాలు ఇచ్చినట్లు వినవచ్చింది. శ్రీ భుట్టో అధ్వర్యాన ప్రతినిధివర్గం ఢిల్లీకి చేరుకున్నది. భారత్ ప్రతిపాదనలు చేయలేకపోతే, ప్లెబిసైట్ తీసుకోవలసిన పద్ధతుల గురించి శ్రీ భుట్టో సూచిస్తారట. కాశ్మీరు విభజనకు ఏ రూపంలో మా అంగీకరించవలదని పాక్ ప్రతినిధివర్గానికి గట్టిహెచ్చరిక చేయడం జరిగిందని 'డాన్' తెలిపింది.

ప్లెబిసైట్‌కు తావులేదని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన సమస్యా పరిష్కారానికి ఏ విధంగాను లోడ్పడదని శ్రీ భుట్టో న్యూఢిల్లీవెళ్లేముందు విలేఖరులతో అన్నారు.

కాశ్మీరు పరిష్కారానికి పాశ్చాత్యులు భారత్‌కుఇచ్చే నిర్విరామ ఆయుధ సహాయం అవరోధాన్ని కలిగించవచ్చునని పాక్ ఆక్రమిత కాశ్మీరు అధ్యక్షుడు కె. హెచ్. ఖుర్షీద్ పెషావరులో ఒక ప్రకటన చేశారు.

ప్లెబిసైట్ ఒక్కటే సరియైన మార్గమని పాకిస్తాన్ భావిస్తోందని అయినా ఇంతకన్నా మంచి పరిష్కారం ఏదయినావుంటే చర్చలకు సిద్ధమేనని పాక్ ఆర్థికమంత్రి మహమద్ షోయబ్ లండన్‌లో చెప్పారు. తాజా పరిణామాలు గురించి తాము డంకన్ శాండిస్‌తో మాట్లాడామని తెలియజేశారు. శ్రీ షోయబ్ లండన్‌లో రెండురోజులుండి వాషింగ్టన్‌కు బయలుదేరారు.

## కాశ్మీరు వివాద పరిష్కారం: భారత్, పాక్ సహకారం

### హారిమన్ అభిప్రాయం

న్యూయార్క్, జనవరి 13: కాశ్మీరు వివాద పరిష్కారం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య, ఆర్థిక, సైనిక సహకారానికి దారి తీస్తుందని తాము భావిస్తున్నామని నేడు దూరప్రాచ్య వ్యవహారాల అమెరికా సహాయ మంత్రి, శ్రీ ఎవెరెల్ హారిమన్ టెలివిజన్ కార్యక్రమంలో మాట్లాడుతూ వెల్లడిచేశారు. నేడు ఆగ్నేయ ఆసియాకు పెద్ద బెడదగా ఉన్న కమ్యూనిస్టు చైనా దురాక్రమణతో భారత్, పాకిస్తాన్ దేశాలు పరస్పరం చేరువవకు వస్తున్నట్టు వారు భారత్, పాకిస్తాన్ దేశాలను చిత్రీకరించారు.

అమెరికా సహాయం గురించి భారత్, పాకిస్తాన్‌దేశాలలో సంప్రతింపులుజరిపి వారిటీవల స్వదేశానికి తిరిగివచ్చారు.

## పాకిస్తాన్‌కు రష్యా ఆహ్వానాలు

కరాచీ, జనవరి 15: సాంస్కృతిక ప్రతినిధివర్గాన్ని పంపవలసిందిగా పాకిస్తాన్‌ను రష్యా ఆహ్వానించింది. ఈ విషయం విదేశాంగమంత్రి శ్రీ మహమ్మదాలీ నేడు లాహోరులో వెల్లడించారు. సత్రికా రచయితల ప్రతినిధివర్గాన్ని కూడా పంపమని కోరిందని, అది పరిశీలిస్తున్నామని చెప్పారు. దేశంలో చమురు అన్వేషణకు రష్యా తోడ్పడుతున్నదని, సహాయం చేసిన వారితో స్నేహం కొనసాగించడం తమ అభిమతమని వివరించారు. తమను నిర్లక్ష్యం చేసిన వారితో స్నేహం కొనసాగించేది లేదన్నారు.

## సమితి అల్పసంఖ్యాక రక్షణ ఉపసంఘాధ్యక్షుడు

### భారత ప్రతినిధి ఎన్నిక

సమితి, జనవరి 14: అల్పసంఖ్యాకుల రక్షణకు, వారిపట్ల వక్షపాలబడ్డి ప్రదర్శించకుండా అరికట్టడానికి ఏర్పాటైన సమితి ఉపసంఘానికి నేడు భారతీయుడు, శ్రీ ఏ. కృష్ణస్వామి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

మూడు వారాలపాటు జరిగే ఉపసంఘం సమావేశానికి వారు అధ్యక్షతవహిస్తారు.

శ్రీ కృష్ణస్వామి భారత పార్లమెంటు మాజీ సభ్యుడు. వారు న్యాయవాదిగా పని చేశారు. మద్రాసు వార్తాపత్రిక 'లిబరేటర్'కు వారు ఇదివరలో సంపాదకుడు, మేనేజరుగా పనిచేశారు.


## మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

సౌత్ కూర్గ్ డివిజన్, హున్సూరు (24 డిసెంబరు 1962)

ఈ క్రింద తెలిపిన డిపోలలో వారికి ఎదురుగా తెలుపబడిన పరిమాణముల కలప జాతులు బహిరంగ వేలములో, డివిజనలు ఫారెస్టుఆఫీసరు, సౌత్‌కూర్గు డివిజన్, హున్సూరు లేక వారిచే నియమింపబడిన మరే ఆఫీసరుచేతగాని విక్రయింపబడునని ఈ నోటీసుద్వారా ప్రకటించడమైనది.

| డిపో వున్న స్థలము | అమ్మకము తేదీ, వేళ | అమ్మకమునకు వున్న కలప పరిమాణములు |
|---|---|---|
| కూర్గు టింబరు డిపో, హున్సూరు. | 1963 జనవరి— 28 తేదీ సోమవారం, 29 తేదీ మంగళవారం, 30 తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు. | 1,50,000 ఘ.అ. టేకు లిటి, హెన్ని, నంది, మద్ది, జె. కలప మరియు 5000 ఘ.అ. మిల్లుకోత పరిమాణములు. |

సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, మైసూరు } డి. జి. వెస్లీ, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు.

## మీకు అవసరమైన ఉక్కు గొట్టములకు & ఫిట్టింగులకు

మాతో సంప్రదించండి:

ది మద్రాస్ సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్

(దక్షిణ యిండియాకు ఎస్. & ఎల్. స్టెయిన్ యేకైక వంపకముదార్లు)

ది ఇండియన్ ట్యూబ్ కంపెనీ(1953)లిమిటెడ్, కలకత్తా, వారికి మా ద్వారా వాగన్ బరువులలో ఆర్డర్లు యిచ్చువారికి మేము ప్రత్యేక రేటు తగ్గింపు షరతులు యివ్వగలము

మా అసోసియేట్ డీలర్‌లుగా చేరుటకు ప్రవేశరుసుము లేదు

పూర్తి వివరములకు మాకు వ్రాయండి.

ప్రధాన కార్యాలయము: 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.

తంతి: "GALVANIZE" ఫోన్: 23901 (3 లైనులు)

బ్రాంచీలు:

4/6, మట్టంచేరి, కొచ్చిన్.

"దండూ బిల్డింగ్స్", 1, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్.

"పాకట్ బిల్డింగ్స్", సిల్వర్ జూబిలీ పార్క్ రోడ్, బెంగుళూరు.

"గోనేని బిల్డింగ్స్", రంగయ్య అప్పారావు వీధి, విజయవాడ.

టి.ఎస్. నెం. 10/764, బందర్ రోడ్, మంగుళూరు.

4/2, రేస్ కోర్స్ రోడ్, కోయంబత్తూరు.


## టెండరు నోటీసు

నెం. 52:— దిగువ తెలిపిన పనులకు నిర్ణీత ఫారములలో సీలుచేయబడిన టెండర్లు 'సి' మరియు అంతకు పైతరగతికి చెందిన రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి 4-2-63 తేదీ మ॥ 3-00 గంటల వరకు కోరబడుచున్నవి. ఈ నిర్ణీత ఫారములకై సెట్టు ఒకటికి రు. 5/-లను పి.డబ్ల్యు. ఫారము నెం. ఎఫ్. 2 మీద చెల్లించి దిగువ సంతకపుదారుని ఆఫీసు నుండి పొందవచ్చును. టెండర్లను తేదీ 4-2-63 మ॥ 3-30 గంటలకు పోజరగు టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును. వర్కు ఆర్డరు జారీచేసిన తేదీనుండి 2 నెలలోగా అన్ని అయిటముల పనులను పూర్తిచేయవలయును.

| రిఫ్ పేరు | పని పేరు | ఎస్టిమేటు విలువ |
|---|---|---|
| రిఫ్ నెం. 1. | వింతుర్ల సీలేరు రోడ్డునుండి బలిమెల డాం సైటు వరకు లింక్ రోడ్ నిర్మాణము (మట్టి పని సోలింగు మాత్రము) R.D. 00 నుండి 10,000 వరకు | రు. 50,000/- |
| రిఫ్ నెం. 2. | -do- -do- (R.D. 10000 నుండి 20000 వరకు) | 50,000/- |
| రిఫ్ నెం. 3. | -do- -do- (R.D. 20000 నుండి 30000 వరకు) | 50,000/- |
| రిఫ్ నెం. 4. | -do- -do- (R.D. 30000 నుండి 40000 వరకు) | 50,000/- |
| రిఫ్ నెం. 5. | -do- -do- (R.D. 40000 నుండి 52800 వరకు) | 50,000/- |

టెండరు చేసిన సొమ్ములో 1% అనగా రు. 500/-లను ఎర్నెస్టు సొమ్మురూపేణా టెండరుతోపాటు జతపర్చవలెను. ఈ సొమ్ము ఎస్.ఎస్.సి. రూపములో దిగువ సంతకపుదారుని పేర లాకట్టులో ఉండవలెను.

ఈ పనులకు సంబంధించిన ప్లాను, స్పెసిఫికేషన్, ప్రత్యేక షరతులు చూడగోరువారు ఈ క్రింది సంతకపుదారు ఆఫీసులో పనిదినములలో ఉ॥ 10-30 గంటలనుండి సా॥ 4-30 గంటలవరకు చూడవచ్చును.

టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన తేదీలో టెండరు కాగితములు అమ్మబడవు.

ఏ కారణములు తెలుపకనే, యే టెండరునుగాని లేక అన్ని టెండర్లనుగాని విరాకరించే హక్కు రిజర్వు చేసికొనబడి యున్నది.

బలిమెలడాం ప్రాజెక్టు, డాం సైట్‌కాలనీ, మల్కనగిరి పి. ఒ., కోరాపుట్. } బి. సేనాపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రోడ్స్ & బిల్డింగ్స్ డివిజన్.

# హెచ్చు ధరలకు నగలు కొన్నా, అమ్మినా శిక్షలు

## ప్రభుత్వం హెచ్చరిక: సువర్ణనియంత్రణ నియమావళి అమలుకు గట్టిచర్యలు

న్యూఢిల్లీ, జనవరి 15: సువర్ణనియంత్రణ నియమావళిని అతిక్రమించడానికి ప్రయత్నించే వారికి ఆ నియమావళి పేర్కొన్న శిక్షలను విధించటం జరుగుతుందని భారతప్రభుత్వం నేడు ప్రజలకు, స్వర్ణకారులకు, నగలవర్తకులకు హెచ్చరిక చేసింది.

ఈ సందర్భంలో ఆర్థికశాఖ ఒక ప్రకటన చేసింది: అందులో ఇలాఉన్నది: "14 కారట్ల వన్నెకు మించిన బంగారంతో లోగడతయారైన నగలను కొనడానికి ప్రజలు, ముఖ్యంగా బొంబాయివంటి నగరాలలో ఉన్నవారు, నగల వర్తకుల దుకాణాలకు ఎగబడుతున్నారనీ, విపరీతమైన ధరలు వెల్లించి అనగలు కొంటున్నారనీ పత్రికలలో వచ్చిన వార్తలు ప్రభుత్వందృష్టికి వచ్చాయి. ఈ పరిణామాన్ని విజ్ఞులైన వారందరూ ఖండించక తప్పదు. ఏరూపంలో నైనా సరే బంగారానికి గల గిరాకీని లగ్గించాలన్న దృష్టితోనే ప్రభుత్వం ఇటీవల సువర్ణ నియంత్రణ నియమావళిని జారీచేసింది. ఈ లక్ష్యానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నవారు—హెచ్చువన్నె బంగారు నగలకోసం ఎగబడుతున్నవారు, విపరీతమైన ధరలకు వాటిని విక్రయిస్తున్నవారు కూడా ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో దేశానికి అపకారం చేసినవారు అవుతున్నారు."

అంతేకాక ధరలు తగ్గుతున్నకాలంలో విపరీతమైన ధరలకు నగలు కొంటున్నవారు అతరువాత విచారించవలసి వస్తుందని కూడా ప్రభుత్వ ప్రకటన జ్ఞాపకం చేస్తోంది.

"1963 జనవరి 9 తేదీ తరువాత 14 కారట్లకు మించిన వన్నెకల బంగారంతో కొందరు స్వర్ణకారులు, నగల వర్తకులు నగలు తయారుచేస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇది సువర్ణనియంత్రణ నియమావళికి వ్యతిరేకమైన చర్య అని, శిక్షార్హమనీ స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది. ఈ సందర్భంలో ప్రజలు 1962 దేశరక్షణ చట్టంలోని 126 వ నిబంధన లాలూకు (2) ఉప నిబంధనను గమనించటం అవసరం. ప్రభుత్వోద్యోగులు సోదా చెయ్యడానికి; స్వాధీనం చేసుకొనడానికి ఈ నిబంధన అధికారాలు ఇస్తోంది."

"నేరస్థులను పట్టుకుని తగు శిక్షలు విధించడానికి ప్రభుత్వోద్యోగులు చేపట్టిన చర్యలన్నీ తీవ్రతరంగా ప్రభావం చూపిస్తున్నట్లు చేస్తోంది. అట్టి నేరస్థులకు ప్రత్యక్షంగానే, పరోక్షంగా గాని సహాయపడుతున్నవారు కూడా శిక్షార్హులే. వీరికి ఆరుమాసాలు మొదలుకొని రెండుసంవత్సరాలవరకూ జైలుశిక్ష జరిమానా విధించవచ్చు.

### కలకత్తాలో వెండిధర పెరుగుదల

కలకత్తా, జనవరి 15: ఇక్కడ గత రెండు రోజులలో వెండిధర కిలోగ్రాంకు 15 రూపాయలు చొప్పున పెరిగిపోయింది.

బొంబాయి మార్కెట్‌లో ధర పెరిగినందువల్లనే ఇక్కడ ఈ పెరుగుదల కనిపించింది. కాని గిరాకీవల్లకాదని వాణిజ్యవర్గాలవారు భావిస్తున్నారు.

## అంతరిక్ష ప్రయోగాలు: అమెరికా-భారత్ వప్పందం

వాషింగ్టన్, జనవరి 13 శాంతియుత అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో పరస్పరం సహకరించటానికి అమెరికా, భారత్ అంగీకరించాయని నేడు జాతీయ అంతరిక్ష ప్రయోగ సంస్థ 'నాసా' ప్రకటించింది.

జియో మేగ్నటిక్ భూగర్భరేఖ వద్దనుండి ఎలక్ట్రోజెట్‌ను, ఎగువ అంతరిక్షంలోని వాయువులపరిశోధనకు సంయుక్త ప్రయోగాలు జరుగుతాయి, ఇందుకు అమెరికా సంస్థ, భారత అణు విద్యుత్ శాఖ అంగీకారం కుదుర్చుకుంటూ ఒక మెమొరాండం తయారు చేశాయి,

ఈ ప్రయోగాలు భారత ప్రభుత్వం త్రివేంద్రం సమీపంలోని తాంబావద్ద నెలకొల్పనున్న స్థానం నుండి జరుపబడ నున్నాయి. భారత్ శాస్త్రీయ పరికరాలు, ఉద్యోగులు మున్నగు సహాయాన్ని అందిస్తుంది. నాసా అవ్వ ప్రతిసరికొత్త ప్రయోగ సాధనాన్ని యిస్తుంది. ప్రయోగాలను జరిపే భారతీయులకు నాసా కేంద్రాలలో శిక్షణ యిస్తుంది.

అహ్మదాబాద్‌లోని భారత భౌతిక శాస్త్ర పరిశోధనా ప్రయోగశాలలో అవ్వ ప్రతిపదికపై సహాయ పరికరాలను అభ్యంచేసి నాసా. భారతశాఖల ప్రస్తుత సహకార కార్యక్రమాన్ని విస్తరించాలని కూడా మెమొరాండం కోరింది.

బాన్; జనవరి 14: పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నేడు క్యూబాలో కొత్త సంబంధాలను ఏర్పరుచుకున్నది. నేడు రాత్రి బాన్‌లో విదేశాంగ మంత్రిత్వశాఖలోని కార్యదర్శి తాత్కాలికంగా బాధ్యతగా వ్యవహరిస్తున్న శ్రీ మాన్యుయల్ రాడ్రిగ్యూజ్‌కు ఈ విషయాన్ని తెలియజేశారు.




## గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ పౌష బ॥ సప్తమి 1963 సం॥ జనవరి 17 గురువారం రు॥ సప్తమి ప. 12 48; చిత్త పూర్తి. వర్జ్యం ప. 2-8 ల 3-56 రు. బు॥ అష్టమి జనవరి 18 శుక్రవారం రు॥ అష్టమి ప. 3-18; చిత్త ఉ 8-6; వర్జ్యం ప. 2-21 ల 4-9 రు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృతు సం॥ పౌష బ॥ సప్తమి
గురువారం

## రెండో ఘట్టం

కాశ్మీర్ సమస్యపై భారత పాకిస్తాన్ ప్రతినిధివర్గాల మధ్య మళ్లీ నిన్నటినుంచీ ఢిల్లీలో చర్చలు ప్రారంభమైనాయి. మంత్రుల స్థాయిలో జరుగుతున్న ఈ కడపటి సమావేశం ప్రస్తుతపు అంచనా ప్రకారం బహుశః మూడు రోజులు సాగవచ్చునని తెలుస్తోంది. ఆయా బృందాలు ఎంత త్వరగా కలుసుకోగలరు? వారి సమావేశం ఎంతమటుకు ఫలప్రదం కాగలదు? అన్న ప్రశ్నలు ఈ చర్చలలో తేలిపోగలవు కాబట్టి ఇవి చాలా ప్రధానమైన చర్చలని వేరే చెప్పనక్కరలేదు.

క్రితంనెల నాలుగోవారం రావల్పిండిలో జరిగిన చర్చలు ఆరంభంలో కొంత ఉద్రిక్తతకు లోనైనప్పటికీ, భారత ప్రతినిధి వర్గం ప్రదర్శించిన మనోనిబ్బరం వల్ల శుభాంతమైనాయి. ఉభయ దేశాలమధ్య చక్కని సామరస్య వాతావరణం ఏర్పడింది. ఈలోగా పాక్ అధ్యక్షుడు తదితరులు, ఏవో కొన్ని అనవసర ప్రకటనలు చేసినా ఈ వాతావరణం చెడిపోలేదు. పాకిస్తాన్‌తో మైత్రి, సత్సంబంధాలను గాఢంగా ఆకాంక్షిస్తున్నదికనుక, స్నేహవాతావరణాన్ని కాపాడటానికి భారతదేశం తన శాయశక్తులా ప్రయత్నిస్తుంది. పాకిస్తాన్ కూడా ఇందుకు అనువుగా ప్రవర్తించి నట్లయితే, ఢిల్లీ చర్చలు సాఫీగా సాగి ఫలోన్ముఖమవడానికి ఎలాంటి ఆటంకమూ ఉండదు.

అధినాయక సమావేశం జరగడానికి, కాశ్మీర్ సమస్య పరిష్కార సాధ్యమవడానికి ఢిల్లీ చర్చలు ఎంతో సమరసంగా, చాకచక్యంగా సాగవలసి ఉంటుంది. ఇవి ఇట్లా సాగాలంటే, ఇన్నాళ్లూ ఈ సమస్య మొండికేసడంకూడానికి ఏ కారణాలో వాటిని పరిహరించక తప్పదు. "ఈసారి మేము వాస్తవిక దృక్పథంతో ఈ సమస్యను పరిశీలిస్తాం" అని పాక్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ భూటో హామీ ఇస్తున్నారు. ఇంతకాలంగా మనం కోరుతున్నది కూడా అదే. కాశ్మీర్ సమస్యకు సంబంధించినంతవరకు వాస్తవిక పరిస్థితి ఏమిటో భారత ప్రతినిధి వర్గం నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ రావల్పిండి సమావేశంలో ఇలా వివరించారు: "న్యాయ, నైతిక, తదితర దృక్పథాంతో ఏదంగా చూచినా కాశ్మీర్ భారత అంతర్భాగమైపోయింది. అది మా జాతీయ జీవనంలో స్థిరంగా పెనవేసుకొని నట్లుంది. పైగా మత రహిత వ్యవస్థ అనే ఆశయానికి, చిహ్నం కులమత భాషా విభేదాలు సాకుగా విచ్ఛిన్నశక్తులు సాగించే చర్యల నుండి రక్షణ ఏర్పరుచుకోవలసి ఉన్నది కనుక కాశ్మీర్‌లో ఏది జరిగినా అది మా జాతికి చాలా ముఖ్యమైనది" అదికాక సమితిలోనూ, ఇతరత్రా ఈ సమస్యపై ఎంత రభస సాగినా, గత 15 ఏళ్లలోనూ కాశ్మీర్ ఆర్థిక, రాజకీయ పరిపాలనాది వ్యవస్థలు స్థిరపడి ప్రజలు ఎంతో అభివృద్ధిలోకి రాగిలిగారు. ఇప్పుడు 'జనవాక్యం' అన్న మొండి సూత్రాన్ని పట్టుకుని వ్రేళ్లాడితే, భారత పాకిస్తాన్‌లలో మత సంక్షోభాలు చేలరేగడమే కాక, కాశ్మీర్ సౌష్టవం, ప్రజల అభ్యున్నతి అంతా విచ్ఛిన్నమైపోతుంది. కాశ్మీర్ సమస్యకు పరిష్కార మార్గమిదేనా? సమితి ఎప్పుడో ఏదో ఒక తీర్మానం చేసింది గనుక అది అమలు జరగాలని పట్టుబడితే ఇప్పుడీ ముఖాముఖి చర్చలే అనవసరం.

"న్యాయసమ్మతము గౌరవప్రదమైన ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామనడం తప్ప, కాశ్మీర్ సమస్యకు జనవాక్యం వినా మరో మార్గాన్ని పాక్ నాయకులు చెప్పడంలేదు.

వివిధ విషయాలను దృష్టిలో పెట్టుకొని పాక్ నాయకులు కొత్తకోణంలో కాశ్మీర్ సమస్యను పరిశీలించాలి. "వాతకక్షులకు విద్వేషాలకు తావివ్వరాదని, పరస్పర అవగాహన, సౌహార్దాలతో మెలగాలని" రావల్పిండి సమావేశంలో భూటో హెచ్చరించారు. ఢిల్లీ వచ్చిన అనంతరంకూడా ఉభయ దేశాల ప్రజలకు శ్రేయస్కరంగా ఉండేట్లుగా, మైత్రి సంబంధాలు వర్ధిల్లేట్లు కాశ్మీర్ సమస్య తేలిపోవాలన్నారు. మనంకూడా "యథార్థము, ఆచరణయోగ్యము" అయిన పద్ధతిలో ఉభయ దేశాలమధ్య అన్యోన్యత అభివృద్ధి అయ్యేందుకు సౌహార్దం కలిగే ఒప్పందం కుదరాలని కోరుతున్నాం. ఈ సమస్య ఈ విధంగా పరిష్కారమైతే, భారత పాకిస్తాన్‌లు ఉపఖండం రక్షణకు ఒక్కటై నిలవగలవని కూడా మన ఆకాంక్ష. ఢిల్లీ చర్చలు ఇందుకు తగిన ప్రాతిపదిక ఏర్పాటుచేయగలవని ఆశిస్తున్నాం.

## మద్రాస్ మేయర్ ఎన్నిక

### మరల కుచేలర్ ఎన్నికఅయ్యే సూచన

మద్రాస్; జనవరి 16: ఇప్పుడు మేయరు, డిప్యూటీ మేయర్లుగావున్న శ్రీ జి. కుచేలర్, శ్రీ వేదాచలంలను మరల ఆసదపులు ఎన్నుకోవలసిందిగా ద్రవిడమున్నేత్రకజగం నాయకుడు శ్రీ అన్నాదురై తదుపార్టీ సభ్యులు సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది.

డి. యం. కె. సభ్యులు నిన్న సమావేశమై మేయరు ఎన్నిక సందర్భంగా మంత్రి శ్రీ యం. భక్తవత్సలం చేసిన సూచనను ఆమోదించాలని నిశ్చయించారు. ఈ నిర్ణయాన్ని శాసనసభలో డి. యం. కె. పార్టీ నాయకులు శ్రీ వెడుంచెళియన్ మంత్రి శ్రీ భక్తవత్సలంకు తెలియజేయ నున్నారు.

అత్యవసర పరిస్థితిలో పుచ్చిక్కత్తను నివారించటకు డి. యం. కె. పార్టీలోనే పోటీని నివారించుటకు శ్రీ అన్నాదురై పార్టీ సభ్యులకు ఈ విధంగా సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ నిర్ణయం ఫలితముగా కులాలవారీ మేయరుపదవికి ఎన్నిక జరిగే అవకాశం తప్పినట్లున్నది. మామూలుగా ఈ పదవి పంతులు బ్రాహ్మణేతర హిందువుది. వచ్చేసారి పంతులు బ్రాహ్మణుడని.

## కరీంనగర్ ఉపాధ్యాయ సమితి

హైదరాబాద్, జనవరి 15: యం. వెంకటరత్నయ్య కరీంనగర్ ఉపాధ్యాయులపై అధ్యక్షులుగా ఎన్నికైనారు.

శ్రీ యం. సుబ్బారావు (ఉపాధ్యక్షులు) పి. నారాయణస్వామి (కార్యదర్శి) శ్రీ ఆంజనేయులు (సంయుక్త కార్యదర్శి) శ్రీ ఎస్. రాజ్ వెల్లి (కోశాధికారిగా) ఎన్నికైనారు.

# భారత్‌తో తగదా పెట్టుకున్న చైనాపై తూర్పుజర్మనీ విమర్శ

## శాంతియుత పరిష్కారాన్ని వాంఛిస్తూ వాల్టర్ ఉల్బ్రిక్ట్ ప్రసంగం

తూర్పు బెర్లిన్, జనవరి 15:

చైనా-భారత సంఘర్షణ అనవసరమైనట్టిదని ఈ సమస్య శాంతియుతంగా తొందరగా పరిష్కారం కావాలని కోరుతున్నామని నేడు తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు, హెర్ వాల్టర్ ఉల్బ్రిక్ట్ అన్నారు.

తూర్పుజర్మనీ సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీ సభలో మాట్లాడుతూ వారు ఈ సంఘర్షణనుగురించి చైనా తమతో సంప్రతించటంకాని తమకు సమాచారం తెలియజేయటంగాని చేయలేదని తెల్పారు. సభ నేడిచట ప్రారంభమయ్యింది. శ్రీ కృష్చేవ్ కూడా హాజరయ్యారు.

'మాకు భారత్‌తో సత్సంబంధాలు ఉన్నాయి. భవిష్యత్‌లో కూడా వాటిని నిలబెట్టుకుంటాం' అని హెర్ ఉల్బ్రిక్ట్ అన్నారు. చైనా శాంతియుత సహజీవన సిద్ధాంతానికి కట్టుబడిఉంటే బాగుండేదని తాము భావిస్తున్నామని వారు తెల్పారు. శ్రీ కృష్చేవ్ శాంతియుత సహజీవన సిద్ధాంతాన్ని వారు ప్రశంసించారు. వారు మాట్లాడుతూ ఉండగా సభకు హాజరైన 4500 మంది ప్రతినిధులు లేచివిలబడి శ్రీ కృష్చేవ్‌కు జోహార్లర్పించారు. చైనా ప్రతినిధివర్గ నాయకుడు నగంలో మెల్లిగలేచి నిలబడ్డారు కాని జోహార్లు అర్పించటంలో మిగతావారితోపాటు పాలుపంచుకోలేదు.

బెర్లిన్ సమస్యపై రష్యా, అమెరికా సంభాషణలు ఒకవప్పందానికొచ్చే అవకాశం ఉన్నదని ఇంతవరకు నడచిన సంప్రదింపుల ఫలితాలను శ్రీ కృష్చేవ్ వెల్లడి చేస్తారని హెర్ ఉల్బ్రిక్ట్ చెప్పారు.

శ్రీ కృష్చేవ్ రేపటి ఉదయం సభలో ఉపన్యసిస్తారని తెలుస్తున్నది.

తూర్పుజర్మనీ సార్వభౌమత్వాన్ని మన్నిస్తేనే తమ ప్రభుత్వం పశ్చిమ బెర్లిన్‌లో సమితి పాలనకు అంగీకరిస్తుందని తూర్పు జర్మనీ నాయకుడు తెల్పారు. పశ్చిమబెర్లిన్, పశ్చిమజర్మనీ ప్రమాదాలను నివారిస్తేనే ప్రపంచంలో నిరాయుధీకరణ సాధ్యమౌతుందని వారన్నారు.

చైనాపేరు ఉదహరించకుండా వారు నిరంకుశవాదులు, వర్గవిచక్షణా పరులపై తీవ్రంగా దాడిచేశారు. అల్బేనియా నాయకుల సంకుచిత మనస్తత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

## యువజనులు రక్షణ బాధ్యతలు వహించాలి

### కేంద్రమంత్రిచే సైనిక పాఠశాలకు ప్రారంభం

మద్రాసు, జనవరి 15: దేశరక్షణ భారం యువజనులదే కనుక తగు శిక్షణ పొందిన సైన్యంలో చేరి బాధ్యతలను స్వీకరించేనిమిత్తం సేలంజిల్లాలో వారు ముందుకు రాగలరనడంలో నాకెట్టి సందేహ మాలేదు." అని కేంద్ర ఉక్కు-భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటి ఉదయం సెయింట్ థామస్ మవుంట్‌వద్ద సైనికాధికారుల శిక్షణ పాఠశాలకు ప్రారంభం జరుపుతూ అన్నారు.

బ్రిగేడియరు రాంసింగ్ స్వాగతమిస్తూ చైనాదాడి మూలంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఎక్కువమంది సైనికాధికారులు కావలసి వున్నారని చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ దేశరక్షణను పటిష్ఠం చేయాల్సిన అవశ్యకతను చైనాదాడి గుర్తించజేసిందని, శాంతియుత జీవనానికి కూడా సైనికబలం బాగా కలిగి వుండాల్సిన అవసరం కాదని నేటి ప్రపంచం బుజువుచేస్తోంది గనుక దాని ప్రాముఖ్యాన్ని తగ్గించడం తప్పని వివరించారు. చైనాతో పోరాటంలో సంభవించిన పర్యవసానం మన సైన్యం త్వరలోనే పూడ్చుకోగలదన్న అశను వెలిబుచ్చారు. యువజనులు జాతికోసం ఎట్టి త్యాగమయిన చేయాలన్నారు. ఇకనుంచి అన్ని రంగాలలోను గట్టి క్రమశిక్షణను పాటించాల్సి వున్నదన్నారు. జాతీయ సమైక్యతకు మన సైన్యమే చక్కని నిదర్శనమని చెప్పారు అధ్యర్థులకు తమ శుభాకాంక్షలు పలికారు.

## చక్కెర అదనంగా ఉత్పత్తి

### రాజ్‌వాడే సూచన

నంగ్లీ, జనవరి 14: విదేశీ మారక ద్రవ్యాన్ని భద్రపరచటానికి దేశం ప్రస్తుత 25 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తికి తోడుమరో 10 లక్షల టన్నుల చక్కెరను ఉత్పత్తి చేయవలసి ఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రి సంయుక్త కార్యదర్శి శ్రీ ఎల్. జి. రాజ్‌వాడే నిన్న వెల్లడిచేశారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధుల లోని జాతీయ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ వారు చక్కెర ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని చక్కెరలోపాటు ఉప వస్తువుల ఉత్పత్తికి పూనుకోవాలని విన్నవించారు.

సహకార ఫ్యాక్టరీల మద్రాసురాష్ట్ర సమాఖ్య అధ్యక్షుడు, శ్రీ పి. ఎస్. రాజగోపాల్‌నాయుడు అధ్యక్షత వహించారు. సహకార చక్కెర ఫ్యాక్టరీల సంఖ్య 1955 లోని 3 నుండి 1962 లో 57 కు పెరిగిందని అందులో 34 ఫ్యాక్టరీలు ఉత్పత్తిని ప్రారంభించాయని 4.70 లక్షల టన్నుల చక్కెరనుఉత్పత్తి చేశాయని వారు తెల్పారు.

## ఆఫ్రేషియా రాజ్యాలతో భారత్ వ్యాపారం

న్యూఢిల్లీ, జనవరి 13: ప్రస్తుతం భారత దిగుమతుల్లో సుమారు నూడోవంతు ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలనుండి వస్తున్నట్టు సర్వేవల్ల తెలుస్తున్నది.

భారత ఎగుమతుల్లో సుమారు 25 శాతం ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలకు చేయబడుతున్నట్టు సర్వే రెత్పింది.

1963 ప్రారంభ సమయానాటికి భారత్, 15 ఆఫ్రో-ఏషియన్ రాజ్యాలమధ్య ద్విపక్ష వ్యాపార వప్పందాలు అమలులో ఉన్నాయి.

ఆ దేశాలలో సింహళం, బర్మా, ఇరాన్, ఇరాక్, జపాన్, జోర్డాన్, నేపాల్, మొరాక్, టునీషియా ఉన్నాయి.

## చైనా-నేపాల్ సరిహద్దు పూర్తిగా గుర్తింపు

### నేపాల్ రాయబారి సంతృప్తి

పెకింగ్, జనవరి 15: క్రిందటేడు సంతకాలు చేసుకున్న వప్పందాని కనుగుణంగా చైనా-నేపాల్ సరిహద్దును ఇప్పుడు పూర్తిగా గుర్తుపెట్టటం జరిగిందన నిన్నరాత్రి చైనాలోని నేపాల్‌రాయబారి, శ్రీ కైషర్ బహదూర్ వెల్లడిచేశారు.

300 ఏళ్లనుంచి వివాదంలో ఉన్న చైనా, నేపాల్ సరిహద్దునమస్య అత్యంత సంతృప్తికరంగా పరిష్కరింపబడిందని వారు నేపాల్ ఉపప్రధాని, డా. తులసిగిరి చేయనున్న పెకింగ్ పర్యటనగురించి వ్యాఖ్యానిస్తూ వెల్లడిచేశారు.

## దేశంలో హోంగార్డులు

### 10 లక్షలమంది: రాష్ట్రాలకు ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి15: భారత్ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 10 లక్షలమంది హోంగార్డు బలాన్ని తయారు చెయ్యాలని కేంద్రప్రభుత్వం ఆశిస్తున్నది.

దేశీయాంగశాఖ లేఖద్వారా ఈ విషయాన్ని రాష్ట్రాలకు తెలియజేసింది.

ఈ యావత్తు సేవ దేశమంతటా ఒకే పద్ధతిపై నిర్మించబడుతుంది, శిక్షణ యివ్వబడుతుందని లేఖ తెల్పింది.

ప్రారంభంలో ఈ సేవలో 16–40 నిల్ల వర్గం వారిని చేర్చుకుంటారు. బోధకులు లేక నాయకులుగా వ్యవహరించటానికి ప్రత్యేక అర్హతలు కలవారికి సడలింపులు ఉండవచ్చును. శారీరక యోగ్యతలకు పోలీసులకు వర్తించు ప్రమాణాలే వీరికికూడా వర్తిస్తాయి. దేశమంతటా ఈ స్వచ్ఛంద వ్యవస్థకు 'హోంగార్డులు' అనేపేరు ఉంటుంది. వీరు నాలుగు రకాల పనులను నిర్వర్తిస్తారు. (1) వీరు పోలీసులకు సహాయంగా పనిచేస్తారు. దేశభద్రతను నిలబెట్టటంలో సాయపడతారు. (2) విమానదాడులు, అగ్ని, వరదలు మున్నగు ఆత్మవనర పరిస్థితుల్లో సాయపడతారు. (3) దేశరక్షణకు అవసరమైన పనులకు వారు సత్వరకార్మిక సేవను ఏర్పాటు చేస్తారు. (4) మోటారు రవాణా, వర్కింగ్, ప్రథమ చికిత్స మున్నగు అవసర సేవానదుపాయాలను కలుగచేస్తారు.

## వంతెన నిర్మాణంలో ప్రమాదం: 47 మంది మృతి

### ఒరిస్సాలో నరాజ్ వద్ద దుస్సంఘటన: 62 మందికి గాయాలు

కటక్, జనవరి 16

గాలిబావి నిర్మాణ కర్మాగారంలో రాతికప్పు పడి నుహానది మీద వంతెన కడుతున్న నరాజ్ అనేచోట ఘోర ప్రమాదం సంఘటిల్లి, అందులో కనీసం 47 మంది చనిపోయినట్లు 62 మంది క్షతగాత్రులైనట్లు ఇక్కడికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఈ 47 మందిలోను 35 మంది వెంటనే చనిపోయారు.

నరాజ్ వంతెన నిర్మాణస్థలం ఇక్కడికి 10 మైళ్ల దూరంలోవుంది.

చనిపోయినవారిలో అధిక సంఖ్యాకులు స్త్రీలు. వాళ్లు క్రింద పనిచేస్తున్నారు.

ఈ వంతెనను హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీవారు నిర్మిస్తున్నారు. ప్రవ్వకంపనిలో అడుగుభాగంలో ఒత్తిడి హెచ్చుతూగా తగ్గిపోయినందువల్ల పైరాయి పగిలిపోయి ఈ ప్రమాదం జరిగినట్లు ఆ కంపెనీ ఉన్నతోద్యోగి ఒకరు తెలియజేశారు.

ఇంకా పూర్తి వివరాలు అందలేదు.

## చైనా-నేపాల్ సరిహద్దు పూర్తిగా గుర్తింపు

### నేపాల్ రాయబారి సంతృప్తి

పెకింగ్, జనవరి 15: క్రిందటేడు సంతకాలు చేసుకున్న వప్పందాని కనుగుణంగా చైనా-నేపాల్ సరిహద్దును ఇప్పుడు పూర్తిగా గుర్తుపెట్టటం జరిగిందన నిన్నరాత్రి చైనాలోని నేపాల్‌రాయబారి, శ్రీ కైషర్ బహదూర్ వెల్లడిచేశారు.

300 ఏళ్లనుంచి వివాదంలో ఉన్న చైనా, నేపాల్ సరిహద్దునమస్య అత్యంత సంతృప్తికరంగా పరిష్కరింపబడిందని వారు నేపాల్ ఉపప్రధాని, డా. తులసిగిరి చేయనున్న పెకింగ్ పర్యటనగురించి వ్యాఖ్యానిస్తూ వెల్లడిచేశారు.

## జాంగ్‌లో తిరిగి భారత్ పరిపాలన

న్యూఢిల్లీ, జనవరి 15: గత వారంలో చైనా సైన్యాలు జాంగ్‌ను వదిలిపోయిన తర్వాత భారతదేశం అక్కడ పోరపాలనాన్ని పునఃస్థాపించింది.

కామెంగ్ డివిజన్‌లో తవాంగ్‌కు ఈవలగా జాంగ్‌వుంది. చైనాప్రభుత్వం తవాంగ్‌నుంచి గూడా తమ బలాలు కదిలాయని ప్రకటించింది కాని, అది ఇంకా ధృవంకాలేదు.

తవాంగ్‌నుంచి ఇంకా చైనాసేనలు కదల్లేదని భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు.

కాని తవాంగ్‌ను చైనా త్వరలోనే ఖాళీ చేయవచ్చునని అధికారులు భావిస్తున్నారు.

## కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని రాజీనామా

కర్నూలు, జనవరి 14: మంత్రి శ్రీ ఎం. ఎల్. అప్పిరావుగారు కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఈనెల 3 వ తేదీన రాజీనామా చేశారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యఇక్కడ వెల్లడించారు. అయితే కృష్ణాజిల్లా కాంగ్రెసుకు అడ్‌హాక్ సంఘాన్ని నియమించాలని పి. ఐ. సి. సి. నుంచి సూచన వచ్చిందనియూడా అధ్యక్షులు అన్నారు.

రాష్ట్రంలో గ్రామం, సమితి స్థాయిలలో కాంగ్రెసు సంఘాలను ఫిబ్రవరినాటికి ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నట్టు ఈ విషయమై రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సిద్ధారెడ్డి పట్టుదలతో కృషిచేస్తున్నారని కూడా బ్రహ్మయ్య అన్నారు.

# వివేకానందస్వామి

## శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

పూర్వాశ్రమంలో శ్రీ వివేకానందస్వామి నరేంద్రనాథదత్త. తండ్రి విశ్వనాథుడు; తల్లి భువనేశ్వరి.

పుత్రసంతానమునకై భువనేశ్వరి తపించినది. కాశీవిశ్వనాథుని ఆరాధించినది. స్వప్నములో విశ్వనాథుడు సాక్షాత్కరించాడు. ఆ తదాదా తనూభవుడై ఉదయించునని ఆమె గ్రహించినది. బాలకరూపములో పరమశివుడు సాక్షాత్కరించెను. 1863, జనవరి 12 వ తేదీని సోమవారము నాడు మకర సంక్రాంతి సమయమున సూర్యోదయమునకు ఆరు నిమిషములముందు నరేంద్రనాథుడుదయించెను.

బాలుడు క్రమాభివృద్ధి నందెను. నామకరణముచేయు సమయము వచ్చెను.

బాలుని తాత, ఒకప్పుడు సన్యసించిన మహనీయుడు, దుర్గాదాసు. అతని పేరుంచుట మంచిదని కొందరు తలంచిరి. వీరేశ్వరరూపమందుండిన శివుని తా నారాధించుటవలన వీరేశ్వరనామముంచుట ఉచితమని తల్లి తంచెను. ఆపేరే నిశ్చయమయ్యెను. బాలుని 'భిలే' అని ముద్దుగా పిలచెడువారు. వీరేశ్వరుడే తరువాత నరేంద్రుడాయెను.

పసితనమున అతడు మిగుల దుండగుడై యుండువాడు. ఇరువురు దాదులకైన కొంగువాడుకాడు. అతనిని శాంతింపజేయుట ఎవ్వరికిని సాధ్యము గాకుండెను. 'పుత్రుడికై నేను శివుని సేవింతుని. తన యనుచరులైన దుండగులంతో నొకనిని పరమశివుడు నాకు ప్రసాదించెను" అని తల్లి "చూడు, నీవు కుదురుగా నుండనియెడల శివుడు వరం నిను కైలాసమునకు రానీయడు" అని పలికి పసినాతంతెపై చన్నీళ్లు పోసి, వాని చెవిలో 'శివ! శివ!' అను చుండెడిది. అంతటితో అతడు చల్లగ నూరకొనువాడు.

పసితనమునుండి నరేంద్రునకు సన్యాసులపై ప్రీతి యుండు. ఒకప్పుడు సన్యాసియొకడు గిరిపెమెత్తుటకై వచ్చెను. తన నడుమునసున్న క్రొత్త గుడ్డను 'భిలే' వాని కిచ్చెను. బాలుని ఇంటిలోనుంచి తల్లి తలుపు మూసెడిది. కాని, ఇంటిలోని వస్తువు ఏది చేజిక్కినను, దానిని తీసి కిటికీగుండా అతడు బైటగాలు కిచ్చివేయువాడు. చిన్న జంతువులపై అతని కెంతో ప్రీతి యుండెడిది. కోతి, నెమలి, మేక, పావురములు మున్నగు వానితో అత డాడుకొనుచుండెను.

శివాజివలె తల్లి యొడిలోనే అతడు విద్యాభ్యాసమును అరంభించెను. బెంగాలీ వర్ణమాలను, ఏ, బి, సి, డి లను ఆమెయే వానికి నేర్పెను. రామాయణ మహాభారత కథలను ఆమె చెప్పుచుండెడిది. అతని నుండెయందు అపుడు పడిన నెరుసులే కాలక్రమమున మహోజ్జ్వలములై విజృంభించినవి.

అపుడే ఆధ్యాత్మికబీజము, అతని హృదయమున నాటుకొనెను. సీతారాముల చుట్టిబొమ్మను కొని, పూవులతో ఆ బొమ్మ నారదు పూజించువాడు. ఒక బ్రాహ్మణ బాలునితో గలిసి అతడు మిద్దెమీదకుపోయి అందలి గదిలో ప్రవేశించి, సీతారామ విగ్రహములకు నారాధించుచు, అతడు ధ్యానమగ్నుడై యుండెను. బాలునకై అరవి, లరవి తల్లి బలవంతముగ తలుపు తెరచినది. 'భిలే' కదలక, మెదలక ధ్యానించుచుండెను..... ఒకప్పు డెవరో వివాహమును త్రివ్రముగ గర్హించుట అతడు విని భయపడెను. దుడుకు పోవుట కాదు రాముని స్మరించెను. కాని, "ఈ సీతా రాములేల?" అని శివనాత దారా ప్రశంసగెను.

రామాయణమునందు వాని ప్రీతి పొదేడు. హనుమంతుని ఉదంతమును విని, అతడు హనుమనుండుట విని, ఒకనాడు తానును హనుమ నుండరి అరటితోటలో ప్రవేశించి, చాలసేపు ఒంటరిగా రాత్రివేళ అందు గడపినాడు.

నరేంద్రుడు శయనించునపుడు వాని కనుబొమ్మల నడుమ వెలుతురు అగుపడి, అతడు నిద్రపోవునప్పటికి శరీరమందంతను వ్యాపించెడిది. ఈ దృశ్యము తరువాత కూడ అగుపడెడిది.

పసితనమునుండి ధ్యానమనిన అతని కెంతో ప్రీతి. తోడి బాలురలో కలసి, ఆటల కార్యక్రమములో ధ్యానము నాతడు చేర్చువాడు. ఒకప్పుడు పిల్లలందరు కన్నులు మూసికొని కూర్చుండిరి. అప్పు డొక కోడెత్రాచు 'బుస్సు బుస్సు'నుచు అచట ప్రాకినది. "అమ్మో" అని అరచుచు పిల్లలు పారిపోయిరి. కాని, నరేంద్రు డక్కే ధ్యానమగ్నుడై యుండెను. "భిలే! భిలే! పాము, పా"మని తోడి బుడతలు అరవిరి. కాని, అతడు కదలలేదు. మెదలలేదు. పాము కొంతసేపు వడగలో అం దాడినేలునది. అనంతరము నరేంద్రుడు ధ్యానమునుండి లేచెను. "భయము వేయలేదా?" అని అందరు అడిగిరి. "నాకేమీ తెలియదు. ఆనందములో మునిగియుంటిని" అని భిలే ప్రత్యుత్తర మిచ్చెను.

ఆరేండ్ల ప్రాయమున అతడు బడికి పంపబడెను. బడిపిల్లం కాని థోరటి కొంత ఆతని కబ్బెను. తల్లిదండ్రుల కది నచ్చలేదు. బడి మానిపించిరి. ఇంటియొద్దనే పూజాగృహములో ఒక యుపాధ్యాయు డాతనికిని, మరికొందరు బాలురకును పాఠములు చెప్పువాడు. నరేంద్రుని జ్ఞాపకశక్తి అపుడే మిగుల అద్భుతముగా నుండెను. ఉపాధ్యాయు డేది ఒక మారు చెప్పినను, అది నరేంద్రుని మనస్సులో చక్కుకొనెడిది. "ముగ్ధబోధ" అను సంస్కృత వ్యాకరణము, రామాయణ భారతములందలి కొన్ని భాగములు ఆతనికి కంఠస్థములైనవి. ఒకప్పు డెవ్వరో కొందరు బిచ్చకులు రామాయణ పంక్తు లాలపించుచుండగా, నవ్వుచు నరేంద్రుడు అందలి తప్పులను పట్టివైచెను.

ఒకనాడు తోడిబాలురతో ఆత డాడుకొనుచుండగా పూజాగృహపు వసారాపండి ఆతడు పడిపోయినాడు. ఆతని కుడి కణతకు బలముగా రాయి తగిలినది. ఆ దెబ్బ మచ్చ అవసాగదశవరకు మిగిలెను. తరువాత ఆతని గురుదేవు డిట్లనువారు. "అప్పుడే దెబ్బ వీనికి తగులుకున్న యెడల, వీని శక్తి భయంకరముగ విజృంభించి సమస్త ప్రపంచమును తుత్తునియలుచేసెడిది."

స్కేలో లరిస్టాటిల్ ప్రభృతులవలె పిన్న వయసులోనే నరేంద్రవాళుడు జీవిత సభమున అరుణకాంతులను విలోకించెను. భావికాంతున ఇవి మహోజ్జ్వల భాను తేజస్సులకు వాంది కిరణములైనవి.

1871 లో ఎనిమిదేండ్ల ప్రాయములో నరేంద్రవాళుడు ఈశ్వరచంద్ర విద్యాసాగరుని నగర విద్యాలయములో (Metropotitan Institution) తొమ్మిదవ తరగతిలో ప్రవేశించెను. ఆతని అసాధారణ మేధాశక్తిని తోడి బాలురును, ఉపాధ్యాయులను గుర్తించిరి. కాని, ఆత డెప్పుడును కుదురుగ కూర్చుండువాడు కాడని వారనుచుండిరి.

పసితనమునుండి ఆటలపై ఆతనికి ప్రీతి అధికముగా నుండెడిది. కుస్తీయుద్ధాతడు మిగుల దిట్ట. ఒక్కొక్కప్పుడం రరగతులందు పయితము ఆతడు క్రీడాప్రదర్శనములు చేయుచుండువాడు. ఒకప్పుడుపాధ్యాయుడు పాఠము చెప్పుచుండగా తోడి బాలురతో నరేంద్రుడు మాటలాడుచుండెను. ఉపాధ్యాయు డాగ్రహించి, తాను చెప్పినదానిని తిరిగి చెప్పుడని అరచి, పిల్లలను లేచి నిలిచియుండుడని ఆజ్ఞ వీంచెను. తక్కిన బాలురేమియు చెప్పలేక నిలువంబడిరి. కాని, నరేంద్రుడు గబురువు చెప్పిన మాటల నన్నిటిని ఏకరువు పెట్టెను. "నీవు కూర్చుండుము" అని ఆచార్యు డనెను. "నేను కూర్చుండుటేల? ప్రసంగ ధోరణితో మొదట దిగినవాడను నేనే" అని నరేంద్రుడట్లే నిలిచియుండెను.

ఇంగ్లీషు చదువులకు మొదట ఆతడు సమ్మతించలేదు. ఉపాధ్యాయులను, తల్లిదండ్రులును ప్రోత్సహించిన పిదప ఉత్సాహముతో ఆ భాష నభ్యసించ మొదలిడెను.

పరివ్రాజకులపై ఆతని మక్కువ ఎక్కువగనే యుండెడు. సాముద్రిక శాస్త్రవేత్త యొకడు లా నొక సన్యాసియగునని చెప్పినట్లు తెలుపుము, తన యురచేతియందలి కొండాకలేఖ నాలకు చూపువాడు.

విద్యార్థియై యుండగా ఒకనాడుపాధ్యాయుడు నిర్హేతుకముగా నరేంద్రుని తీవ్రముగా దండించెను. రక్తము వచ్చునట్లు చెవులు లాగెను. అనమయమున శంకరచంద్ర విద్యాసాగరుడు తరగతిలో ప్రవేశించి, ఉపాధ్యాయుని మందలించెను. "పరిపక్వబడిన పోకుము వాయువా!" అని తల్లి నరేంద్రుని వారించెను. కాని, ఏమియు జరుగనట్లాతడు యథావకారముగ బడికి పోయెను.

చిరుత ప్రాయమునుండి ఆతడు తన యాత్మ విశ్వాసమును వ్యక్తీకరించువాడు. చెట్టెక్కి దిగువకు మొగ్గలు వేయుట ఆతని యలవాటు. దానిపై బ్రహ్మరాక్షసి కలదని వృద్ధుడొకడు ఆతనిని భయపెట్టదలచినాడు. బాలు డదలేడు. స్వతీయమైన అభిప్రాయము నెన్నడు, ఒక రేదో చెప్పినని, ఒక గ్రంథము మరొక రీతిగా తెలిపినదని, అతడు వీడలేడు.

బాల్యకాలమునుండి ఒరులకు సేవచేయుటం దాతనికి ప్రీతి ఎక్కువ. ఒకప్పుడు గాయపడిన ఒక సైనికుడు బాధపడుచుండగా, నరేంద్రు డాతనికి సేవ సలిపి, ఇంటందు సైకము ప్రోగొనరించి, వాని కొసగెను. గురువు, పొరుగువారిలో వారి

# టోగోలో తిరుగుబాటు: దేశాధ్యక్షుని హత్య

## అధికారం సైనికి బృందం వశం

లోమె, జనవరి 15:

టోగోలో దేశాధ్యక్షుడు శ్రీ సిల్వినస్ ఒలింపియోను వధించి, అధికారాన్ని హస్తగతం చేసుకున్నతర్వాత, ఈ తిరుగుబాటు తెచ్చిన విప్లవకారులు ప్రభుత్వాన్ని కైవసం చేసుకొని, మంత్రులను దాదాపుగా అరెస్టు చేసి, దేశం అంతటా అవాంతర పరిస్థితిని ప్రకటించి 2 గంటలు కిర్ఫ్యూను అమలులోకి తెచ్చారు.

టోగోలో ఈ తిరుగుబాటు ఎందుకు జరిగిందో ఎందుకు దేశాధ్యక్షుడు హత్యచేయబడినాడో, మొదలైన సంగతులు అంతగా లియకరాకపోయినా ఇప్పుడిప్పుడు అందుకు సంబంధించిన వార్తలు బయటికి వస్తున్నాయి. తిరుగుబాటు వాయకవర్గం ప్రతినిధి రెండవ లెఫ్టినెంట్ కాఫికోంగో గతరాత్రి ఈ విప్లవకారణాలేమో వివరించారు. "టోగో విదేశాంగ విధానం ఏకాకితనంగా వుంది. సైగా సైన్యం అంటే అధికారుల్లో అసహ్యం, ఔదాసీన్యం అధికమైనాయి" అన్నారు.

ఈ తిరుగుబాటుకు ఇతర దేశాలకు ఏమీ సంబంధంలేదనిగూడా ఆయన చెప్పారు.

తిరుగుబాటు ముఖ్యకారణం ఏమిటోగూడా ఆయన వివరించారు. టోగో ప్రెంచివారిక్రింద వున్నప్పుడువున్న సైన్యంలో టోగోరీ సైనికులను విడుదల చేశారు. తిరిగి వారిని సైన్యం లోకితీసుకోవలసివుండగా ఒలింపియో గాని, ఆయన ప్రభుత్వంగాని అట్లా చేయలేదు. తిరుగుబాటు ఇంకో నూడు రోజులకు జరుగుతుందనగా, ఆ సైనికుల ప్రతినిధులు అధ్యక్షుడు శ్రీ ఒలింపియోను కలుసుకొని, తమ కష్టనష్టాలను వివరించుకున్నారు. ఆయన వారిని అసహ్యంగా మాచారు. దానితో ఈ తిరుగుబాటు ప్రారంభమైంది అని లెఫ్టినెంట్ కోంగో చెప్పారు.

అంతేగాక, తిరుగుబాటు జరిగితే టోగోరీ సైన్యం తటస్థంగా వుంటుందని, సేనానులు హామీ ఇచ్చారని, వారు అట్లా తటస్థంగానే వున్నారనిగూడా ఆయన తెలియజేశారు.

అధ్యక్షుడు శ్రీ ఒలింపియోను హత్యచేయడం తిరుగుబాటు ఉద్దేశ్యం కాదని, కాని ఆయన విప్లవకారులను ప్రతిఘటించడంవల్ల, ఆయన్ను కాల్చివేయవలసి వచ్చిందని లెఫ్టినెంట్ కోంగో వెల్లడిచేశారు. ఈ విప్లవాన్ని ఎమాన్యుయల్ ఒడ్జోలే అనే గోవా సైనికోద్యోగి నడిపించినట్లు గూడా ఇప్పుడు వెల్లడి చేయబడింది.

ఈ విప్లవం తర్వాత ఏర్పడ్డ సైనిక పాలక బృందానికి శ్రీ ఎ మాన్యుయల్ ఓడ్జోలే అధ్యక్షుడుగా వుంటున్నారు. ఆయన గాక ఇందులో ఇంకా ఆర్గురు సభ్యులు వున్నారు.

## సిరియాలో

డమాస్కస్, జనవరి 15: సిరియాలో తిరిగి అల్లర్లు ప్రారంభం అవుతున్నాయి. డెమాస్కస్ విశ్వవిద్యాలయంవద్ద నిన్న ఈ అల్లరులు ప్రారంభమైనాయి. ఇందులో నలుగురు విద్యార్థులు క్షతగాత్రులైనారు.

ఈ అల్లర్లను నాసర్‌వర్గం రెచ్చగొడుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ అల్లర్లను గూర్చి ఈ ప్రభుత్వం దీర్ఘంగా చర్చించింది.

## ప్రజా సహకారం సాధించటానికి కృషి

### పౌరశాఖోద్యోగులకు ఉపరాష్ట్రపతి హితవు

పాట్నా, జనవరి 15: ఆకలి, దారిద్ర్య బాధలు, నిరక్షరాస్యత లేని సమాజాన్ని నిర్మించే గురుతర కార్యభారంగా మన జాతీయ జీవనంలోని నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థ ప్రతి గ్రామం యొక్క తీవ్రసహకారాన్ని సంపాదించవలసియున్నదని నేడిక్కడ ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ వెల్లడి చేశారు.

ఇవటి ప్రజాపాలనాసంస్థ సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ వారు పౌరఉద్యోగులు ప్రజానంక్షేమానికి పూర్తిగా అంకితం కావటం నేర్చుకోవాలని ప్రజలకు ఆ సంగతి గ్రాహ్యం కావాలని తెల్పారు.

ప్రజల ఇతోధిక సహకారం సంపాదించటానికి పరిపాలకులు ప్రజాశ్రేయస్సుకు అంకితం కావటం రైతులను వివేకవంతులుగా తయారు చేయటం అవసరమని వారు చెప్పారు. రైతులను తగిన విధంగా మలచటం గ్రామీణ పాఠశాల కర్తవ్యం అని వారు తెల్పారు.

పరిపాలనా సిబ్బంది నియామకానికి పోటీ పరీక్షలకన్నా సాంఘిక, ప్రతిభ, మనస్తత్వ విషయాలలో వ్యక్తిగత, వర్గ పరీక్షలు జరిపే పద్ధతి బాగుంటుందని వారు సూచించారు. ఈ పద్ధతి కొత్తగా బ్రిటన్‌లో ప్రవేశపెట్టబడిందని వారు తెల్పారు.

## వీరేశలింగం స్థాంపులు

న్యూఢిల్లీ, జనవరి 15: కందుకూరి వీరేశలింగంపంతులు గౌరవార్థం పోస్టల్ స్టాంపులు జారీచేస్తారన్న వదంతులలో పదిన పోర్టులు నిజంకాదు నేడు ఇక్కడి అధికారికంగా ప్రకటించబడింది.

పంతులుగారి గౌరవార్థం స్టాంపులు వెయ్యాలనే నిర్ణయం ఇంకా జరగలేదు అని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

## వెండిధర

### 15 రూపాయలు పెరుగుదల

బొంబాయి, జనవరి 15: బొంబాయిలో వెండిధర నేడు రు. 220 నుంచి రు. 235 అయింది. అంటే 15 రూపాయలు పెరిగింది.

గత వారంలో వెండిధర కిలోగ్రాము 1 కి 213 వుంది. అది నిన్న మొన్నటిలో రు. 220 లు అయింది. ఇవ్వాళ్ల రు. 235 దాకా వెళ్లింది.

ఇప్పుడు దేశంలో బంగారంపై నిర్బంధాలు విధించడంవల్ల స్టాకిస్టులు ఇక దానిని వదిలి వెండిమీద పడవచ్చని తెలుస్తున్నది.

## కాటూరికవి ప్రతిభ

### సంతాప సభలో పండితుల జోహార్లు

హైదరాబాద్, జనవరి 12: సరళకవిత్వ సంపదగల రసికుడు శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు. సౌజన్యమూర్తి, మధురమైన భావన కలిగినవ్యక్తి. వారు పోయినారని విని సంతాపంలో మునిగిపోతున్నాను. వార్ధక్యంలో యీ బాధకు తాళలేకుండావున్నాను. అని ఆంధ్రప్రదేశ్ అష్టాన కవివర్యులు శ్రీ కాశీకృష్ణాచార్యులు యిటీవల గుంటూరులో ఆంధ్ర సంస్థ అధ్వర్యమున జరిగిన సంతాపభలో మాట్లాడుతూ అన్నారు.

శ్రీ కాటూరివారి మృతికి సంతాపాన్ని వెల్లడిస్తూ బందరు, గుడివాడ, కాకినాడ, ఖమ్మం, హైదరాబాద్, కావలి తదితర పట్టణాలలో సభలు జరుపబడినవి. క్రింది విధంగా ప్రముఖులు, పండితులు శ్రీ కాటూరి వారికి జోహారు అర్పించారు:

శ్రీ విప్పా అప్పారావు: శ్రీ కాటూరివారి మరణం సాహిత్యలోకానికంత తీరనిలోటు. వారిది కోమలహృదయము, మధురమైన కవిత అమరేంద్ర: భావైశ్వర్యంతోపాటు హృదయ వైశాల్యంగలకవి. కోమలకవితతోపాటు కమనీయమైన కంఠంగలవారు శ్రీ కాటూరి డా. సీతాపతి: శ్రీకాటూరిపోరు చేసిన కొద్ది రచనలూ, గ్రంథాలు ఆంధ్రసాహిత్యంలో చిరస్థాయిగ నిలబడగల శక్తిగలిగినట్టివి, అమూల్యమైనట్టివి, శ్రీ అయ్యదేవర రామచంద్రరావు: శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు సర్వదా చాతుర్య మెరయమాడుతవారు. విజ్ఞాన సంభరితమైన ప్రాచీన సాంప్రదాయ నవీన సాంప్రదాయ ఏకస్థితిని తమ రచనల ద్వారా సృష్టించి లోకమునకు సేవచేసియున్నారు, స్ఫూర్తి శ్రీ: కాటూరివారి సౌందరసందం తెలుగువారు నిత్యపారాయణ చేసుకోవలసినది, డా. టి. వేంకటేశ్వరరావు: శ్రీ కాటూరివారు సారస్వతంలోనేగాక సామాజికంగా కూడా కృషిచేసినవారనుటకు వారి గుడిగంటలే' సాక్షి, బందరు బర్నలిస్టుల సంఘం: శ్రీ కాటూరి ఖండకావ్యరచనా దురీణుడు, మధురకవి, వక్రోక్తి చక్రవర్తి.

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నేటినుంచీ దేశవ్యాప్తంగా ప్రారంభమవుతున్నాయి. జనవరి 17 వారి జన్మదినం; ఇదే వారి శత జయంతి.

## ఖర్చుకాని ప్రత్యేక రుసుములు రక్షణనిధికి మళ్లింపు

### విద్యాసంస్థలకు ప్రభుత్వ ఆదేశం: సరిహద్దు వార్తలను విద్యార్థులకు తెలిపే ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 15

విద్యాసంస్థలవద్ద ఖర్చుగాకుండా మిగిలివున్న ప్రత్యేకరుసుము తాలూకు మొత్తమును రక్షణనిధికి మళ్లించవలసిందిగా విద్యాసంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. అయితే విద్యాసంస్థలకు పూర్తిగా లేదా కొంత మొత్తం ఇచ్చే స్వేచ్ఛ వున్నది.

పాఠశాలల్లో పని ప్రారంభమవగానే ప్రతిరోజూ సరిహద్దుల్లో పరిస్థితి గూర్చిన సరియైన వార్తలను విద్యార్థులకు చెప్పాలని కూడా విద్యా సంస్థల అధిపతులను ప్రభుత్వము ఆదేశించింది.

రవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శనివారం నాడు విపత్కర పరిస్థితిని ఎదుర్కొటకుగాను వ్యవసాయోత్పత్తిని అధికము చేయాలని చెప్పారు.

జాతీయ రక్షణనిధి వసూళ్ల సందర్భమున వరంగల్ జిల్లాలో అనేకసభలలో మాట్లాడుతూ మైనరు ఇరిగేషన్ క్రింద కేటాయింపులను 50% హెచ్చించదలచినట్లు, భూసార సంరక్షణకు భారీగా ఏర్పాటు చేయదలచినట్లు తెలియజేశారు. ఈ సౌకర్యాలను వినియోగించుకొని వుత్పత్తిని ఎక్కువ చేయవలసిన బాధ్యత వ్యవసాయదార్లపైన వున్నదని అన్నారు.

జిల్లా పర్యటనలో మంత్రి రఘునాథపల్లి, హనుమకొండ, వారేట్పల్లి, మొగుళ్లపల్లి, ధర్మారం, నెక్కొండ, దర్నకల్లు గ్రామాలను సందర్శించారు. వారివెంట జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ధర్మారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి, శ్రీ ఇ. మధుసూదనరావు, అధికార, అనధికార ప్రముఖులు వున్నారు.

జిల్లాకు నిర్ణయించిన కోటా రు 12-50 లక్షల వసూలు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టరు బాచిన్నపేటలో మంత్రికి తెలియజేశారు.

పర్యటనలో మంత్రికి జాతీయ రక్షణనిధి క్రింద రు 3 లక్షల 74 వేలు వసూలు అయింది. నగదుగాక బంగారము, వెండినగలు, రు 16 వేల విలువగల ధాన్యము లభించాయి.

### ముఖ్యమంత్రి ద్వారా వసూళ్లు

జాతీయ రక్షణనిధికి జనవరి 9 వరకు ముఖ్యమంత్రిద్వారానగదు రు 1,10,809.64 లు రు 20,27,572.01 లకు చెక్కులు, రు 36,991.35 ల బంగారము చేరాయి.

### మలక్‌పేటలో హోంగార్డు దళం

పంచసీల వలన మండిరంలో జరిగిన మలక్‌పేట పౌర రక్షణ సంఘం సమావేశములో దేశ రక్షణకు హోంగార్డు దళము ఏర్పడింది. మేజరు జబ్బార్‌ఖాన్‌ను కన్వీనరుగా ఎన్నుకున్నారు.

### షాద్‌నగర్‌లో ఫిలిం ప్రదర్శనం: రు. 1016 లు వసూలు

అసిస్టెంటు స్టేషన్ మాస్టరు శ్రీ నిజాముద్దీన్ నిన్న షాద్ నగర్‌లో సినిమా ప్రదర్శనం ఏర్పాటు చేశారు. కలెక్టరు గులాం దస్తగిర్ ఖురేషీ అధ్యక్షత వహించారు.

శ్రీ రాందేవ్‌రెడ్డి, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. పాపన్న కలెక్టరుకు స్వాగతము చెప్పారు. రు. 1016 లు వసూలు అయినట్లు చైర్మన్ ప్రకటించారు. కలెక్టరుకు వేసిన దండను వేలంగావేయగా రు 116 లు వచ్చాయి.

## వ్యాపారంలో చైనా జపాన్‌ల పోటీ

న్యూఢిల్లీ, జనవరి 11: బర్మా, హాంకాంగ్‌లలో వ్యాపారంలో భారత్‌కు, చైనా, జపాన్‌ల పోటీ అధికమై పోయింది. ఈ విషయాన్ని గూర్చి వాణిజ్యశాఖ వారు మద్రాసులో జనవరి 20 న సమావేశమై చర్చిస్తారు.

## కొలంబో పథకం ద్వారా భారత్‌కు ఆయుధసహాయం

### కెనడా ఆలోచన: ఉభయ దేశాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, జనవరి 15: కెనడా మన దేశానికి చేయగల సైనిక సహాయం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది. ఈ సహాయం స్వల్ప కాలికము, దీర్ఘ కాలికము అని రెండు రకాలుగా వుంటుంది.

కెనడా ఇదివరకే 6 డకోటా విమానాలూ, అవసరంగా కావలసిన కొంత మందుగుండు సామాను ఇచ్చి సహాయం చేసింది,

కెనడా చేయబోయే సహాయం, బ్రిటన్, అమెరికాల సహాయపథకంలో అంతర్భాగంగా వుంటుందా, వేరుగా వుంటుందా అన్నది తేలవలసివుంది. ఆ పథకంక్రింద 12 కోట్ల డాలర్ల సామగ్రి భారత్‌కు సరఫరా అవుతుంది. ఆ మొత్తంలో సగ భాగాన్ని అమెరికా భరించటానికీ, మిగతా సగం, బ్రిటనూ, కామన్వెల్తు దేశాలూ పెట్టుకోవటానికే ఏర్పాటు అయింది.

కొలంబో పథకంక్రింద కెనడా భారతదేశానికి ఇతరసహాయం చేస్తున్నది. ఈ సైనిక సహాయంవల్ల ఇదేమైనా మారుతుందా అన్న ప్రశ్నకూడా వుంది. కాని అటువంటి దేమీ వుండదనే అనుకొంటున్నారు.

### ఢిల్లీకి లెబనాన్ ప్రధాని ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 15: లెబనాన్ ప్రధాన మంత్రి శ్రీ రషీద్‌కరామే నేడు ఇచ్చటకు వచ్చారు. వారు భారతదేశంలో 10 రోజుల పాటు వుంటారు.

విమానాశ్రయంలో ఆయనకు ప్రధాన మంత్రి స్వాగతం ఇచ్చారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ శ్రీ కరామీ ఇరుదేశాలమధ్య స్నేహసంబంధాలను గూర్చి ప్రస్తావించారు. చైనాదండయాత్రను గూర్చి మాట్లాడుతూ, "అఖిల భారత సార్వభౌమత్వానికి భంగం రేని విధంగా ఈ సమస్య పరిష్కారం కాగలదని, భారతప్రజల ఆత్మశక్తిపైనబట్టి తమకు ఈ నమ్మకం కల్గుతున్నదని శ్రీ కరామీ విశదపరిచారు.

### మిగ్ విమానాల రవాణా

మాస్కో, జనవరి 14: రష్యా భారత్‌కు పంపనున్న మిగ్ 21 జెట్ ఫైటర్ విమానాల్లో కనీసం 4 ఓడలో ఒకేస్సారి రేవు నుంచి సంపబడుతున్నవనీ, ఇవీడ ఇవ్వాల బయలుదేరుతున్నదనీ తెలిసింది. ఎక్కువ రోజులకు అది బొంబాయి చేరుతుందట.

## సెప్టెంబర్ 8 పూర్వపు స్థావరాలకు తిరోగతి

### కొలంబో రాజ్యాల సుముఖత

న్యూఢిల్లీ, జనవరి 14: 1962 సెప్టెంబర్ ఎనిమిదవతేదీనుంచి చైనీయులు జరిపిన దురాక్రమణ ఉపసంహరించబడాలనే సూత్రం కొలంబో రాజ్యాల ప్రతిపాదనలలోను, సింహళం, సంయుక్త అరబ్ రిపబ్లిక్, ఘనా ప్రతినిధులు చేసిన వివరణలోను కలదని విదేశాంశాఖ ప్రతినిధి న్యూఢిల్లీ చర్చల ముగింపుపై విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

కైరో ప్రతినిధి శ్రీ అలీ సబ్రీ విలేఖరులతో ముచ్చటిస్తూ భారత్ చైనాల మధ్య చర్చలు సాధ్యమయ్యేందుకు "కొలంబో రాజ్యాలు" జరిపిన కృషి ఫలించిందన్నారు.

సిక్కిం సరిహద్దువద్ద భారతదళాలు చైనాప్రాంతంపై దురాక్రమణ జరిపినట్లు ఆరోపిస్తూ చైనా ప్రభుత్వం పంపిన నిరసనను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది.

భారత్‌కు అమెరికా చేస్తున్న సైనిక సహాయానికి ఎట్టి షరతులు లేవని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెయిత్ ఒక విందులో విశదపరిచారు.

## పంచాయితీ అధ్యక్షులు

హైదరాబాద్, జనవరి 15: మడికొండ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ అన్నం రంగయ్య చెట్టి, మారెపాడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరెడ్డి, గుండ్లపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కామిరెడ్డి సద్దారెడ్డి, బ్రాహ్మణ యర్రగుడి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ యస్. నాగిరెడ్డిని 1962 డిసెంబరు 21 నుండి పదవు నుండి తీసివేయవలసిందిగా కడప రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ఉత్తర్వు చేశారు.

# రాజధాని వార్తలు

## బియ్యం సేకరణ

### ఐచ్ఛికంగా ఇవ్వకపోతే నిర్బంధం తప్పనిసరి

'ఆంధ్రపత్రిక' ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 15: ఆంధ్రప్రదేశ్‌లోని రైసుమిల్లర్లు కేంద్ర ఆహార మంత్రి సమక్షములో ఇచ్చిన హామీని పురస్కరించుకొని ప్రభుత్వము తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు నిజామాబాద్, వరంగల్లు జిల్లాలో 1959 లో బియ్యాన్ని ఐచ్ఛికంగా సేకరించదలచినట్లు ప్రభుత్వ ప్రతినిధి ద్వారా తెలిసింది.

సేకరణ ఐచ్ఛికము అయినందున సేకరణ కార్యక్రమంలో పాల్గొనే మిల్లర్లకు, వర్తకులకు క్వింటాలుకు రు 2 లు ప్రేరణ బోనసు ఇస్తారు. ఇందువలన మిల్లర్లు, వుత్పత్తిదార్లకు రు 50 లక్షలవరకు లాభిస్తుంది.

ఐచ్ఛికముగా బియ్యం సరఫరాచేయుటలో మిల్లర్లు విఫలమయ్యే ఎడల నిర్బంధముగా కావలసిన ధాన్యము సేకరించబడుతుంది. అప్పుడు ప్రేరణ బోనసు ప్రయోజన వారికి వుండదు అందుకు బాధ్యత మిల్లర్లు వహించవలసి వుంటుంది.

ప్రస్తుతము ఏర్పడిన అసాధారణ పరిస్థితులు దృష్ట్యా మిల్లర్లనుండి సహకారము లభించి 2½ లక్షల టన్నుల బియ్యం ఐచ్ఛికంగా లభించగలవని ప్రభుత్వము భావిస్తున్నది.

## కేంద్ర వినిమయ సహకార స్టోర్సు

### జనవరి 26 నుండి ప్రారంభం

హైదరాబాద్, జనవరి 13: అందరికోసము ఉద్దేశించిన కేంద్ర వినిమయ సహకార స్టోర్సు జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవము నాడు ప్రారంభము కాగలదని తెలుస్తున్నది. అప్పుడే 12 వేల విలువగల వాటాలను జనము తీసుకున్నారు. వివిధ ప్రాంతాలలో బ్రాంచి స్టోర్సు ఏర్పాటు జరుగుతోంది. వినియోగ సహకార సంఘాల నిర్వహణను పరిశీలించుటకు బొంబాయి వెళ్లిన సహకారసంస్థల రిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యం తిరిగివచ్చి సహకార స్టోర్సు పథకమునకు తుది మెరుగులు దిద్దుతున్నారు.

## నెక్కొండ పంచాయతీ సమితి

### అధ్యక్ష ఉపాధ్యక్షుల తొలగింపు

హైదరాబాద్, జనవరి 16: నెక్కొండ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ కె. వీరారెడ్డి; వారి పదవులనుంచి తొలగిస్తూ ప్రభుత్వగెజెట్‌లో ప్రకటన చేయబడింది.

## మేజర్ కె. ఎన్. రావుకు కొత్త ఉద్యోగం

హైదరాబాద్, జనవరి 16: ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల డైరెక్టరు శ్రీ మేజర్ కె. యస్. రావును భారత ప్రభుత్వ వైద్య సేవల అదనపు డైరెక్టరు జనరల్‌గా నియమించారు. జనవరి 23 న ఇక్కడ భార్గీ బప్పగించి 28 వ తేదీన నూతన ఉద్యోగములో చేరగలరని తెలుస్తోంది.

## నిజామాబాద్ జిల్లాలో గవర్నరు పర్యటన

హైదరాబాదు, జనవరి 16: ఆంధ్రప్రదేశ్ గవర్నరు నేడు బయలుదేరి కారులో నిజామాబాద్ వెళ్లారు రేపు వారు పోచంపాడు ప్రాజక్టు స్థలమును, నిజాంసాగర్ ఫాక్టరీ నూచి 18 వ తేదీకి తిరిగివస్తారు.

## సాలుకు 3 వేల మంది డాక్టర్లు

### కేంద్రం ఆలోచన: వైద్యకళాశాలల విస్తరణపై రాష్ట్రాలకు త్వరలో ఆదేశం

న్యూఢిల్లీ, జనవరి 14:

ప్రతి సంవత్సరం 3 వేల మంది డాక్టర్ల చొప్పున తయారయ్యే విధంగా అన్ని రాష్ట్రాలు వైద్యకళాశాలలను పెంపొందించాలని కేంద్రం వివిధ రాష్ట్రప్రభుత్వాలను కోరనున్నట్లు తెలియవస్తున్నది.

ఈ ప్రతిపాదనకు భారత వైద్య పరిషత్తు వారుగూడా ఆమోదించారు. దేశంలోవున్న 71 వైద్యకళాశాలల్లోను ఎక్కువమంది విద్యార్థులను తీసుకునే విసుల బాట్లు, సౌకర్యాలుగల కళాశాలలు అట్లా ఎక్కువమందిని వచ్చేసంవత్సరంనుంచీ చేర్చుకోవాలనిగూడా వైద్యపరిషత్తు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

తృతీయ ప్రణాళికాకాలంలో 18 వైద్య కళాశాలలను నెలకొల్పాలనుకున్నారు. అప్పుడే ఇదులో 11 కాలేజీలు స్థాపించడం పూర్తయింది. అది పని చేస్తున్నాయి. అయితే రక్షణ అవసరాలదృష్ట్యాను, పౌర అవసరాల దృష్ట్యాను, ప్రస్తుతం వున్న కళాశాలలను కూడా అభివృద్ధి పరచి, వాటిల్లో ఎక్కువమంది విద్యార్థులు చేరే అవకాశం లభించేట్లు చెయ్యాలనిగూడ ఇప్పుడు ఆలోచనలు జరుగుతున్నాయి.

వైద్య కళాశాలల విస్తరణకు కేంద్రం సహాయం గూడా చేస్తుంది. ఆ సహాయం స్వరూపం ఇప్పుడు ఆలోచనలో వుంది. త్వరలో ఈ ఏర్పాటును నిశితం చేస్తారు. త్వరలోనే ఈ విషయాన్ని రాష్ట్రాలకు తెలియపరుస్తారు.

[illegible] రాష్ట్రాలకు సంబంధించి కార్యక్రమాలకు 100 శాతం సహాయాన్ని చేకూరుస్తారు.


హిందీ సులభంగా నేర్చుకొనడానికి..

తెలుగు హిందీ స్వయం శిక్షిణి

ఇతరుల సహాయం లేకనే స్త్రీలు, పురుషులు, విద్యార్థులు, తీరికసమయాలలో ఉన్నత స్థాయి హిందీ భాషను ధారాళంగా మాట్లాడను, వ్రాయను, చదువను, అత్యల్ప కాలంలో నేర్చుకొనడానికి వీలుగా సులభపద్ధతిలో, అందరికీ అర్థమయ్యే తేలికైన భాషలో చక్కగా వివరించబడినది. వెల రూ. 4-50. పోస్టు ఖర్చులు 0-85. బి. వి. జగన్నాథ్ అండ్ కంపెనీ, 3, మునియప్ప మొదలి వీధి, మద్రాసు-1.



Khodiyar Sanitarywares Best by Every Test

తయారు చేయువారు:- ది కొడియార్ పాటరీ వర్క్సు లిమిటెడ్., సిహోర్ (గుజరాత్)

మద్రాసు & బెంగుళూరులకు స్టాకిస్టులు: మెసర్స్. పరశురాం పాటరీ హౌస్, 10, మెమోరియల్ హాల్ వీధి, మద్రాసు-3.

జ్యోతి

జ్యోతి డీలర్ల నియామకము

మేము ఆంధ్రప్రదేశ్‌లోని వివిధజిల్లాలలో మా జ్యోతి పంపులకు డీలర్లను నియమించుటయందు ఆసక్తి కలిగియున్నాము. మా పంపులను స్థాకుచేసి విక్రయింప నిచ్చగించే వారందరు మాకు వ్రాయండి

సేల్సు మేనేజర్, జ్యోతి లిమిటెడ్, బరోడా-3.

RONUK

PLATING BARRELS

OBLIK TYPES




RONUK INDUSTRIES LTD.

11 ఎ, ఓల్డ్ సి ఫేస్, బొంబాయి-18

తంతి: RONUKIND ఫోన్: 63550

గత శనివారంనాడు ప్రభుత్వకళాశాలలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ మనస్తత్వశాస్త్ర ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపారు. అనుదినం చూడడానికి వచ్చేవారికి ప్రదర్శనలోని వివిధభాగాలను ఒక పలంబీరు విడమర్చి చెబుతున్న దృశ్యం.

# గ్రామంస్థాయికి వస్తున్న బందరుపట్టణం స్థితి

## పురపాలక సంఘంలో సభ్యుల విమర్శ: ఆదాయాభివృద్ధి కృషికి అభ్యర్థనలు

బందరు, జనవరి 9: బందరు పురపాలక సంఘంవారు 1962-63 సవరించబడ్డ బడ్జెటు, 1963-64 బడ్జెటు అంచనాలను ఛైర్మన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను జరిగిన సమావేశములో యాదుగంటల చర్చ అనంతరం కొద్ది మార్పులతో ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించారు. బడ్జెటును పూర్తి వివరాలతో సమర్పించిన కమీషనరు శ్రీ మీర్జా అన్వర్‌బేగ్‌ను అభినందిస్తూ తీర్మానించారు.

1963-64 బడ్జెటులో ప్రారంభనిల్వ (అన్ని కాతాలుచేర్చి) రు 2,75,435; ఆదాయం రు 30,42,015 (ఇందులో విద్యుచ్ఛక్తి శాఖ ప్రభుత్వ స్వాధీనమైనందున రావలసిన రు. 935-840 చేర్చబడింది.) వ్యయం రు 30,87,900, ముగింపు నిల్వ రు 2,29,550 లు.

పబ్లిక్ మార్కెటు నాలుగు బ్లాకులపైని కొత్తగా మార్కెటు, సినిమాహాలు నిర్మాణానికి రు 10 లక్షలు, వల్లూరి రాజామేడనుండి బస్సుస్టాండువర్కు సిమెంటురోడు, తారు, ఇతరరోడ్లు కొత్తగా వేసేందుకు రు 1,50,000, ఆఫీసుభవనానికి రు 50 వేలు, కమీషనరు నివాసగృహ నిర్మాణానికి రు 10 వేలు, పాఠశాల భవనాలు నిర్మించేందుకు 20 వేలు, తక్కువ తరగతి ఉద్యోగుల ఇండ్ల నిర్మాణానికి 67 వేలు, ఊడ్పుపనివారి గృహాల నిర్మాణానికి 21 వేలు కేటాయించారు.

ఖనిగాక రహదార్ల మరమ్మతులకు రు 1,14,090, మాధ్యమిక ఉన్నత విద్యకు రు 1,23,710, ప్రజారోగ్యానికి రు 4,14,710, ప్రతిఫలమిచ్చే పనులకు రు 130,730 లు మైలచేరవేసేబండ్లకు రు 1000 పబ్లిక్ లైట్లన్ల నిర్మాణానికి రు 10 వేలు మైల చేరవేసేందుకు తోపుడుబండ్లకు 15 వేలు, మైల నిల్వతొట్లకు 5 వేలు కేటాయింపు చేసారు.

బడ్జెట్టుపైన జరిగిన చర్చలో శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు లైసెన్సుల వల్ల వచ్చే ఆదాయం 15 వేల రూ॥ మాపారని అధికారులు శ్రద్ధ తీసుకుంటే దీనివల్ల 50 వేల రూ॥ ఆదాయం రావచ్చని, ప్రస్తుతం వున్న ఇండ్లపన్నులు పెంచి ఆదాయం పెంపు చేసుకోవాలన్నారు. శ్రీ నాయుడు నాగేశ్వరరావు, ప్రజారోగ్యశాఖ పరిస్థితి అధ్వాన్నంగా వున్నదని సంఘానికి రావలసిన సక్రమ ఆదాయానికి ఈశాఖ ఉద్యోగులు ప్రతిబంధం కల్గించి అవినీతి మార్గానికి దారులవుతున్నారని, ప్రతి వ్యాపారానికి లైసెన్సువున్నా ప్రస్తుతం 10 వంతు కూడా లైసెన్సు పొందటంలేదని, ఆరోగ్యశాఖ అసమర్థతవల్ల ప్రజలు అనారోగ్యానికి గురికావటంవల్ల ఈశాఖ నిమిత్తం చేసే ఖర్చు వృధా అవుతున్నది. దీనివిషయంలో కమీషనరు ప్రత్యేక శ్రద్ధచూపటం జరగాలన్నారు.

శ్రీ వడ్డి రంగారావు: బందరుపట్టణంపేరుకు పట్టణంగావున్నా, గ్రామాలస్థాయికి దిగజారుతున్నదని, ప్రజారోగ్యశాఖ సిబ్బందిమీద ఆ శాఖకు కంట్రోలువున్నదా? ప్రశ్నించారు. పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి అయినప్పుడే ఆదాయం పెరుగుతుందనీ, అందుకు తగిన ప్రోత్సాహం యివ్వాలని, ప్రభుత్వం నిర్వాటు చేసే పారిశ్రామికవాడకు రోడ్డు నిర్మాణం అవసరమని, ప్రభుత్వం సూచించినా, అందుకు ఈ బడ్జెటులో కేటాయించనందుకు తమ విచారం తెలియపరిచారు.

సమావేశానికి ముందు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, లోగడ పురపాలక సంఘవ్యాయవాది శ్రీ మల్లంపల్లి భైరవప్రసాదరావు, ప్రముఖ కాంగ్రెసువాది శ్రీఉల్పూరిరంగయ్య, శ్రీ గద్దె లింగయ్యగార్ల మరణాలకు సంతాపము వెలిబుచ్చి వారి కుటుంబాలకు పానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

రహదారిబంగళా ఎదురుగావున్న (ఫిరంగి దెబ్బ ప్రక్క) స్థలములో పిల్లలపార్కు ఏర్పాటుకు శ్రీ తలారి రంగావధూతలవారి ఆశ్రమ కార్యదర్శి వదిలిన సూచనను అభినందిస్తూ పథకం మంజూరుచేస్తూ దీనికి 'శ్రీ రంగావధూతల పిల్లలపార్కు' అనేపేరు పెట్టాలని, దీని నిర్వహణయావత్తు పురపాలకసంఘ ఆధీనములోవుంచే షరతుతో ఆమోదిస్తూ పురపాలకసంఘంవారు ఆమోదించారు.

భారతీయ సంగీతాన్ని ప్రోత్సహించేందుకు ప్రదర్శనశాలలు నిర్మించాలన్న ప్రభుత్వ సూచన, ఆర్థిక పరిస్థితిదృష్ట్యా వదలివేశారు.

వీధులూడ్చే సమారిమిత్తం ఈడేపల్లిలో 14 గృహాలు, నిర్మించుటకు తయారైన 55 వేల రూపాయలఖర్చు ఆమోదించి రాబోవుకొత్త సంవత్సర బడ్జెటులోచేర్చేందుకు అంగీకరించారు. తక్కువతరగతి ఉద్యోగులకు 5 బ్లాకులుగా 10 గృహాలు నిర్మాణానికి ప్రభుత్వం అప్పుగా ఇచ్చిన రు 67,200 లతో నోబుల్‌రోడ్‌లో నిర్మించేందుకు తీర్మానించారు.

12వవారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్
రక్తసంబంధం
దర్శకుడు మధుసూదనరావు. సౌజన్యాలు సుందరీలాలే నహకాలడుతుంటే

# ఖమ్మంపట్టణంలో శోచనీయ పరిస్థితి

## మంత్రి శ్రీ ఆలపాటి విచారం: పురపాలక సన్మానసభలో హెచ్చరిక

ఖమ్మం, జనవరి 15: "ఖమ్మంపట్టణం పరిస్థితి చూస్తుంటే, ఇది పట్టణమా అనిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి పురపాలక సంఘాలు వున్నవా అనికూడా సందేహం కలుగుతోంది. ప్రభుత్వం వీలైనంతవరకుసహాయపడుతున్నప్పటికీ, దాన్ని సరిగా వినియోగపరచకపోవడం ఎవరి పొరపాటు అవుతుంది? ప్రజా సౌకర్యాలనిమిత్తం ఈ పురపాలకసంఘానికి (1961—62లో) ప్రభుత్వం, ఎనిమిది లక్ష రూపాయల అప్పుఇచ్చింది. దీంతో పట్టణం అభివృద్ధిఅయిన సూచనలు కనిపించడంలేదు." అని ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఇటీవల పురపాలక సంఘం తమకు జరిపిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ఆశ్చర్యం ప్రకటించారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య ఈ జిల్లాలో మూడురోజుల పర్యటన నిమిత్తం నిన్న యిక్కడికి విచ్చేశారు. స్థానిక పురపాలకసంఘ కార్యాలయం ఆవరణలో పౌరసన్మానసభ జరిగింది. ఖమ్మం పురపాలకాధ్యక్షులు శ్రీ చిర్రావూరి లక్ష్మీ నరసయ్య సన్మానపత్రం సమర్పించారు.

"పౌరులు కనీసావసరాలైన ఆహారం, నీరు సరఫరాకోసం ఒక పథకంప్రకారం కృషి చేయాలని మంత్రి అన్నారు. ఖమ్మం పట్టణానికి, మునేటిపై 'గోళ్లపాడు' వద్ద ఒక 'డాము' నిర్మించి, మంచినీటి సరఫరా జరిపించడానికి ప్రయత్నాలు జరపడం బావుంటుందన్నారు.

పురపాలక సంఘంవారు విద్యుచ్ఛక్తి శాఖకు యివ్వలేని బకాయి రు. 80,000— లు ఎందుకు చెల్లించరాదో అర్థంకాదన్నారు. "వీధి దీపాల నిమిత్తం యిక్కడ బోలెడు సొమ్ము ఖర్చు అవుతున్నా, ఇంకా వీధులు కొన్ని చీకటిమయంగానే ఎందుకుంటున్నాయి?" అని మంత్రి ప్రశ్నించారు. ప్రభుత్వం యిచ్చే సహాయం ఉపయోగించుకుని అభివృద్ధికి రావడానికి పురపాలక సంఘం గట్టిగా ప్రయత్నించాలని హెచ్చరించారు.

ప్రజాసంస్థలు బాగుపడి పటిష్ఠంగా ప్రజాసేవ చేయగలగడానికి ప్రతివారూ నిజాయితీ దృష్టిని అలవరచుకోవాలని మంత్రి బోధించారు. పదవులలో ఉన్నవారు ప్రజల మనుష్యులమనే భావాన్ని విస్మరించరాదన్నారు.

ప్రభుత్వంలో మంత్రి శ్రీ వెంకటరామయ్య దేశంలో చైనా దురాక్రమణ మూలంగా ఏర్పడ్డ అవాంతరపరిస్థితిలో ప్రజల కర్తవ్య బాధ్యతలనుగురించి ప్రసంగించారు. ప్రతి పౌరుడూ, దేశరక్షణ కృషిలో తన బాధ్యతను పవిత్రహృదయంతో నిర్వహించాలన్నారు. యుద్ధం ఆగిపోయిందంటూ, దేశరక్షణకృషికి విఘాతం కల్పించజూచేవారిని జాగ్రత్తగా కనిపెట్టి ఉండాలని హెచ్చరించారు. జాతీయ రక్షణకృషిలో సహకరిస్తూ మంటూనే, కమ్యూనిస్టులు జరిపే ప్రచారం నిజానికి దూరంగా ఉంటున్నదన్నారు. ప్రజలు సమైక్యంగా ఈ పరిస్థితిని గట్టిగా ఎదుర్కోవాలన్నారు. ప్రణాళికాభివృద్ధి కార్యక్రమం కుంటుపడకుండా ప్రజలు అన్నివిధాలా సహకరించి ప్రభుత్వానికి తోడుపడాలనీ, దేశరక్షణలో ప్రభుత్వానికి అండగా ఉండాలనీ కోరారు.

### రక్షణనిధికి విరాళాలు

"జాతీయ రక్షణనిధికి పేదవారివద్ద నుండేకాని, ధనికులవద్దనుండి అంత ఉదారంగా విరాళాలు అందడంలేదన్న వదంతి యావదాంధ్రదేశంలోనూ ఉన్నదనీ, ధనవంతులూ, పట్టణాలలోని పౌరులూ, ఆదర్శప్రాయంగా రక్షణనిధికి విరాళాలు అందించి తోడ్పడాలనీ మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారు సంఘంవారేర్పాటుచేసిన స్థానిక వర్తక సభలో ప్రబోధించారు.

ఈ సమావేశానికి శ్రీ సుగ్గల లక్ష్మయ్య లింగంగుప్తగారు అధ్యక్షత వహించారు. శ్రీ సుగ్గల తిరుమలరావుగారు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ గెల్లా కేశవరావుగారు పరిచయవాక్యాలు చెప్పారు. మంత్రికి వేసిన పూలమాలలను వేలంవేయగా, రక్షణ నిధికి రు. 2041 —లు లభించినవి. శ్రీ కోట పున్నయ్య వేలంపాటపాడారు.

ఇంతకుముందు మంత్రి శ్రీ వెంకటరామయ్య పట్టణంలో కుటుంబకాణాల నిమిత్తం పురపాలకసంఘంవారు కేటాయించిన స్థలాన్ని చూచారు. ఇక్కడ విద్యుద్దీపాలూ, నీటి సౌకర్యాలూ కలిగించాలని వర్తకసంఘం కోరింది.

పట్టణంలోని ప్రభుత్వోద్యోగులు, సహకార సర్దలిలో ఏర్పాటుచేసుకున్న వినియోగదారుల సహకారస్టోర్సుకు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ఖమ్మం పట్టణకాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోకూడా పాల్గొన్నారు. సమావేశానికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా మంత్రికి స్వాగతం సమర్పించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు, రాజ్యసభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య తదితర ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ వీరపల్లి సరసింహారావుగారు ఖమ్మం కాంగ్రెస్ సన్మాన స్వాగతోపన్యాసం చేసారు. శ్రీ కోనా పట్టాభిరామయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

# లాసా-కాట్మండు రోడు: చైనా నేపాల్ పన్నందం

హాంకాంగ్, జనవరి 14: టిబెట్‌లోని లాసాను కాట్మండుతో కలిపే రాచమార్గాన్ని నిర్మించటానికి నిన్న చైనా, నేపాల్ దేశాలు ఒక అధికార పత్రంపై సంతకాలు చేసుకున్నట్టు నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

# సమష్టివిపణిలో బ్రిటన్ ప్రవేశానికిడీగాల్ ప్రాతికూల్యం

## సహసభ్యత్వం పొందవచ్చునని సూచన: అటువంటిది పనికిరాదని బ్రిటన్ ఉద్ఘాటన

(బ్రస్సెల్స్, జనవరి 15:

యూరప్ సమష్టి విపణిలో పూర్తి సభ్యత్వాన్నే బ్రిటన్ కోరుతున్నదనీ, అందుకోసమే సంప్రతింపులను కొనసాగిస్తున్నదనీ బ్రిటన్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ హీత్ స్పష్టం చేశారు.

ఫ్రాన్సు అధ్యక్షుడు డీగాల్ నిన్న పారిస్‌లో పత్రికా గోష్ఠిలో ఈ విషయమై మాట్లాడుతూ, బ్రిటన్ సమష్టి విపణిలో పూర్తి సభ్యత్వం పొందలేక పోవచ్చుననీ, సహసభ్యత్వం పొందటం సాధ్యంకావచ్చుననీ ధ్వనించేశారు.

శ్రీ డీగాల్ అన్నదానికి మీ జవాబు ఏమిటని అడగగా శ్రీ హీత్ ఇంకా ఇట్లా అన్నారు: అటువంటి దానికి మేము ఒప్పుకోబోమని మొన్ననే నేను అయనకు చెప్పాను. మరి నిన్న మళ్ళీ ఆయన ఆవిషయం ఎందుకు ఎత్తారో తెలియటంలేదు. ఏది ఏమైనా బ్రిటన్ యూరప్‌లో సంపూర్ణమైన రాజకీయపాత్ర వహించదలచుకున్నదీ కేవలం ఆర్థిక సంబంధం కలిగివుండటంలో దానికి ఆసక్తిలేదు.

శ్రీ డీగాల్: నిన్న ఇట్లా అన్నారు: తాను సమిష్టి విపణిలో చేరేదీ లేనిదీ చెప్పగలిగింది బ్రిటనే. యూరప్‌ఖండం అంతటికీ ఏకవిధమైన సుంకాలను అంగీకరించటం. కామన్వెల్త్ ప్రత్యేకతలను విసర్జించటం, తన కర్షకులకు ప్రత్యేక హక్కులను కోరకుండా వుండటం—వీటన్నిటికీ ఒప్పుకొనేది లేనిదీ ఆ దేశమే చెప్పాలి. ఈ సమష్టి విపణి ఒకవిధంగా వుండాలని మేము ఊహించుకున్నాము, బ్రిటనూ, తదితర దేశాలూ అందులో చేరితే మేము ఊహించిన స్వరూపమే మారిపోతుంది.

7, లేదా 11, లేదా 18 దేశాలు కూడిన యూరప్ అంటే, అమెరికామీద ఆధారపడి, దాని అదుపు ఆజ్ఞలలో వుండే ఒక పెద్ద అట్లాంటిక్ సమూహం ఒకటి తయారు అవుతుంది. ఇప్పటికే యూరప్‌ను తనలో ఇముడ్చుకోవాలని అమెరికాకు పున్నట్లు కనిపిస్తోంది. అది సబబుగా కొందరికి కనిపించవచ్చు' కాని ఫ్రాన్సు యూరప్‌లో నిర్మించదలిచింది అది కాదు' ముందు ముందు బ్రిటన్ తనినంతగా మార్చుచెందవచ్చు. అప్పుడు ఫ్రాన్సు అభ్యంతరం ఏమీలేకుండానే, అరురాజ్యాలు దానికి ఇందులో ప్రవేశం ఇవ్వవచ్చు'

శ్రీ డీగాల్ అభిప్రాయాలు బ్రిటన్‌లో చాలా కలవరం కలిగించాయి. విదేశాంగశాఖ బ్రిటన్ అభిలాషను వ్యక్తంచేస్తూ ఒక ప్రకటనకూడా చేసింది: లేబర్‌పార్టీ తాత్కాలిక నాయకుడు జార్జిబ్రౌన్, సమష్టి విపణిలో చేరికకు డీగాల్‌పెట్టిన షరతులు బ్రిటన్‌కు ఎంతమాత్రం సమ్మతం కావన్నారు.

సమష్టి విపణిలో సభ్యత్వాన్ని వ్యతిరేకించే బ్రిటన్ అగ్రగామి ఉద్యమం' వారు ఇకనైనా సంప్రతింపులు విరమించి శ్రీ హీత్‌ను వెనక్కి రప్పించాలనీ ప్రధాని మాక్మిలన్ ఓటమిని ఒప్పుకొని రాజీనామా ఇవ్వాలనీ ఒక ప్రకటనచేశారు.

## మొజాంబిక్ భారతీయులు

లిస్బన్, జనవరి 15: మొజాంబిక్ నుంచి పోర్చుగల్ బహిష్కరించిన 600 మంది భారతీయులు స్వదేశానికి బయలుదేరారు.

సుఖాంత చలన చిత్రము

గొంతు నొప్పి త్వరలో నివారించ బడినది...

అతని గొంతు నొప్పిగానుండి గుండెల్లో దాకగానుండెను అతనేమి చెయ్యాలి? గొంతు మరియు గుండె విక్లవైన పెప్స్ సీసాకోసం అతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. అతను ఈ రుచిగల పెప్స్ విక్లలను దప్పరించ వారం లించారు. వివరణ అద్భుతం.

అందరి శుభనకర అవిరుణ క్రిములను ధంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె విక్లవైన పెప్స్ అని గొంతు నొప్పిని అతివేగంగా నివారించినవి,

పెప్స్

గొంతు మరియు గుండె విక్లలు దగ్గుట, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు.

సోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ, 86, వైనియుప్పాయుడువీధి, మద్రాసు—3

ని. ఇ. పుల్‌టోర్ (ఇండియా) ప్రైవేట్ లి.,

మనం చివరివఱకూపోరాడుతాం
జయంమనదే.

మన ఆఖరి తుపాకిగుండు ప్రేలేదాకా, మన పవిత్ర భూమినుంచి దురాక్రమణ దారుడినమ్మక సామిద్రోహంచివరి మనకమూసేదాకా— అందనకా — విజయగానాలతో, స్వచ్ఛంద జీవుల దృఢ విశ్వాసంతో పవిత్రమై మరోసారి శాంతి సౌఖ్యాలతో వచ్చే మంచిరోజుల కోసం ఎదురు చూస్తాం!!

మోడెల్ టియు 0704
6 వాల్వ్ • ఆర్‌పీజీ • 2 బ్యాండ్ ఎసి/డిసి



murphy radio
మర్ఫీ రేడియో

Printed and Published for Nageswar Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703